


# విభారె

**తెలుగు దినపత్రిక**

**VIBHARE TELUGU DAILY**




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 04-07-2023 సంపుటి : 04 సంచిక : 265 పేజీలు : 8 వెల : రూ 3-00

## ఆ విషయం వరకే పరిగణనలోకి తీసుకుంటాం: సుప్రీంకోర్టు



దిల్లీ: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఆయన పీఏ ఎంవీ కృష్ణారెడ్డి దాఖలు చేసిన మిస్లేనియస్ అప్లికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ హత్యపై తానే ఫిర్యాదు చేసినందున తనను బాధితుడిగా పరిగణించేలా స్పష్టత ఇవ్వాలని కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ సంజయ్‌కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ కేసులో తాము కేవలం బాధితుడిగా గుర్తించాలా? లేదా? అనే విషయం వరకే పరిగణనలోకి తీసుకుంటామని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన వివరాలన్నీ సంబంధిత హైకోర్టుకే చెప్పాలని సూచించింది. అనంతరం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. తొలుత ఫిర్యాదు చేసింది తానే కాబట్టి తనను బాధితుడిగా పరిగణించేలా స్పష్టత ఇవ్వాలని కృష్ణారెడ్డి కోరడాన్ని వివేకా కుమార్తె సునీతా నర్రెడ్డి వ్యతిరేకించారు. దీంతో ఇదివరకు సుప్రీంకోర్టు ధర్మాసనం సీబీఐతోపాటు, ప్రతివాదిగా ఉన్న షేక్ దస్తగిరికి నోటీసులు జారీ చేసింది. దీనిపై సోమవారం సుప్రీంకోర్టు విచారణ జరిపింది.

## కేంద్ర మంత్రి జైశంకర్‌కు చంద్రబాబు లేఖ

అమరావతి: కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్‌కు తెదేపా అధినేత చంద్రబాబు లేఖ రాశారు. అమెరికాలోని ఫ్లోరిడాలో చనిపోయిన అద్దంకికి చెందిన రాజేశ్‌కుమార్ మృతదేహాన్ని స్వస్థలానికి తీసుకొచ్చేందుకు సహాయం చేయాలని కోరారు. అద్దంకికి చెందిన రాజేశ్.. ఇటీవల ఫ్లోరిడాలోని జాక్సన్‌విల్లే బీచ్‌కు భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి వెళ్లారు. బీచ్‌లో తన పిల్లలను



రక్షించే ప్రయత్నంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. రాజేశ్ భౌతికకాయాన్ని త్వరితగతిన స్వస్థలానికి తెచ్చేందుకు సహకారం అందించాలని కేంద్రమంత్రికి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# క్వాలిటీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలి: సీఎం జగన్

తాడేపల్లి: మహిళా, శిశు సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష సమావేశం చేపట్టారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు. మంత్రి ఉషశ్రీ చరణ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టి కృష్ణబాబు, మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, పాఠశాల విద్యాశాఖ (మౌలిక వసతుల కల్పన) కమిషనర్ కాటమనేని భాస్కర్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం విజయ సునీత, ఏపీ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ అండ్ వీసీ జి వీరపాండ్యన్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే...వైయస్సార్ సంపూర్ణ పోషణ, వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కింద ఇచ్చే టేక్ హోం రేషన్ సరుకులన్నీ అత్యంత నాణ్యంగా ఉండాలని సీఎం ఆదేశంఈ సరుకుల పంపిణీపై మంచి ఎస్‌ఓపీ పాటించాలని అధికారులకు ఆదేశంక్వాలిటీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా ఉండాలన్న సీఎంపంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా, అర్హులైన వారందరికీ అందేలా ఎస్‌ఓపీ పాటించాలని, దీనికి సంబంధించి అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకోవాలన్న సీఎంఈ కార్యక్రమంపై బలమైన పర్యవేక్షణ చేయాలని అధికారులకు సీఎం ఆదేశంసీఎం ఆదేశాల మేరకు గ్రామంలో ఆరోగ్యం, పారిశుద్ధ్యం, పౌష్టికాహార రోజుగా నెలలో రెండుసార్లు పాటించేలా చర్యలు తీసుకున్నామన్న అధికారులుప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారాల్లో ఈ కార్యక్రమాలు జరగాలన్న సీఎంఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో దీన్ని అనుసంధానం చేయాలన్న సీఎంపిల్లల ఎదుగుదల, టీకాలు, పౌష్టికాహారం, చక్కటి ఆరోగ్యపు అలవాట్లు తదితర వాటిపై ఈ కార్యక్రమం ద్వారా పర్యవేక్షణ చేయాలన్న సీఎంఇందులో భాగంగా చికిత్సకు అవసరమైన వారిని రిఫరెల్ చేసే కార్యక్రమాన్ని చేపట్టాలన్న సీఎం. ఫ్యామిలీ డాక్టర్‌తో పాటు అంగన్‌వాడీల సూపర్‌వైజర్ కూడా ఉండి.. ఈ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలన్న సీఎంగతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు పిల్లల ఎదుగలను పర్యవేక్షించేందుకు స్టాడీ మీటర్, ఇన్‌ఫాంటో మీటర్, సాల్టర్ స్కేల్, బరువును తూచే యంత్రాలన్నింటినీ కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తున్నామని తెలిపిన అధికారులు. పీపీ-1, పీపీ-2 తరగతుల విద్యార్థులకు ఇచ్చే పాఠ్యప్రణాళికపైనా కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎంఇంగ్లిషు భాషపై పునాదులు పిల్లలకు అదే దశలో ఏర్పాటు కావాలన్న సీఎంపదాలు పలికేతీరు, ఫొనిటెక్స్ తదితర అంశాలపై శ్రద్ధపెట్టాలన్న సీఎంపిల్లలు త్వరగా నేర్చుకునే వయసు కాబట్టి వారికి అత్యుత్తమ బోధన అందించాలన్న సీఎంఅంగన్‌వాడీ టీచర్ల డివైజ్‌లో స్పోకెన్ ఇంగ్లిషుకు సంబంధించి పాఠ్యాంశాలను లోడ్ చేయడం ద్వారా వివిధ పదాలను ఎలా ఉ



చ్ఛరించాలన్న దానిపై తగిన శిక్షణ పిల్లలకు ఇచ్చినట్టు అవుతుందన్న సీఎందీనిపై మంచి ఆలోచనలు చేసి.. వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలన్న సీఎంతద్వారా ఇప్పుడున్న బోధనా పద్ధతులను మరింత బలోపేతం చేయాలన్న సీఎంఅంగన్వాడీల్లోని 3-6 ఏళ్ల వయస్సున్న పిల్లలకు 19 వస్తువులతో కిట్లు ఇస్తున్నామన్న అధికారులు. ఈనెలాఖరు కల్లా ఈ పంపిణీ పూర్తవుతుందన్న అధికారులు. అంగన్‌వాడీ సెంటర్లలో నాడు – నేడు పనులపైనా సీఎం సమీక్ష.గతంలో సీఎం ఇచ్చిన ఆదేశాలమేరకు అంగన్‌వాడీల్లో నాడు-నేడు పనులపై ముందుకెళ్తున్నామన్న సీఎంసచివాలయల్లోని సిబ్బంది ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించి ఎక్కడెక్కడ మరమ్మతులు చేయాలన్న దానిపై పూర్తిగా వివరాలు సేకరించారని తెలిపిన అధికారులు. తరగతి గదులు, టాయిలెట్లు, రక్షిత తాగునీరు, ఫర్నిచర్ ఇలా అన్నిరకాలుగా కనీస సదుపాయాలతో అంగన్‌వాడీలను అభివృద్ధి చేయాలన్న సీఎంనాడు -నేడు ఫేజ్-2లో భాగంగానే ఈ పనులను పూర్తిచేయాలన్న సీఎంఆగస్టు 15 కల్లా ఈ పనులు ప్రారంభం కావాలని, ఫేజ్ -2 కార్యక్రమంలో భాగంగా స్కూళ్లలో చేపడుతున్న పనులతో పాటు ఇవి పూర్తి కావాలన్న సీఎంబాల్య వివాహాల నిరోధంలో కళ్యాణమస్తు, షాదీతోఫా, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెనలు కీలక పాత్ర పోషిస్తాయన్న సీఎంఒక్కసారి టెన్త్ చదివాక తర్వాత ఇంటర్మీడియట్‌కు అమ్మ ఒడి, ఆపై చదువులకు విద్యాదీవెన, వసతి దీవెన అమలవుతున్నాయన్న సీఎందీనివల్ల బాగా చదువుకునేలా ఈ పథకాలు తగిన ప్రోత్సాహాన్ని కలిగిస్తాయన్న సీఎంకళ్యాణమస్తు, షాదీ తోఫా, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు, విద్యారంగంలో, బాల్య వివాహాలను అడ్డుకట్టవేడయంలో ఎంత కీలకమనే విషయంపై చైతన్యం కలిగించాలన్న సీఎంమండలానికి ఒక జూనియర్ కళాశాల అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్న అధికారులు. టెన్త్ తర్వాత

చదువులు ఆపేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ ప్రత్యేక జూనియర్ కళాశాలలు బాగా తోడ్పడతాయన్న సీఎం. చిల్డ్రన్ హోమ్స్‌లో సిబ్బంది కొరత లేకుండా చూడాలన్న సీఎంఈ హోమ్స్ నిర్వహణలో సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలన్న సీఎంచిల్డ్రన్ హోమ్స్‌లో పిల్లలకు మంచి శిక్షణ, బోధనాంశాలు ఉండేలా చూడాలన్న సీఎంఈ హోమ్స్‌లో పరిస్థితులు మెరుగుపడలా చూడాలన్న సీఎం

# చిన్న వయసులో సీఎం.. ఇంత ఘోర వైఫల్యమా?: జగన్‌పై బైరెడ్డి ఫైర్



కర్నూలు : నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఈనెల 28న 'చలో దిల్లీ' కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఒక్క ఛాన్స్ అని చెప్పిన సీఎం జగన్.. రాయలసీమకు ఏమీ చేయలేదని ఆయన విమర్శించారు. "జగన్ సీఎం అయ్యాకే మాకు అత్యంత అన్యాయం జరిగింది. అప్పర్ భద్ర వల్ల రాయలసీమ నాశనమవుతోందని కేంద్రానికి ఎందుకు చెప్పలేదు? సొంత పార్టీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేస్తే దిక్కులేదు. చిన్న వయసులో సీఎం అయిన జగన్ ఇంత ఘోర వైఫల్యమా? కడప ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపనే తప్ప చేసిందేమీ లేదు. కొంతమంది బైరెడ్డి అనే పేరుతో తోలు కప్పుకొని దందాలు చేస్తున్నారు. కుటుంబాల్లో జగన్ చిచ్చు పెడుతున్నారు. పెదనాన్న, చిన్నాన్నలపైకి అబ్బాయిలను ఎగదోస్తున్నారు" అని బైరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు." రాష్ట్ర విభజన తరువాత ఏపీకి అడుగడుగునా అన్యాయం జరుగుతోంది. ఉమ్మడి ఏపీలో రాయలసీమకు చెందిన వారు సీఎంలుగా పని చేశారు. అయినా నేటికీ రాయలసీమలో తాగునీరు లేని పరిస్థితి. నదులు ఉన్నా, నీళ్లు ఉన్నా, రిజర్వాయర్లు లేవు. బ్రిటిష్ వారు కట్టిన కేసీ కెనాల్ వల్లే ఇప్పటికీ నీరు అందుతోంది. కర్నూలు రాజధానిగా పెట్టి.. మళ్లీ హైదరాబాద్‌కు తరలించారు. ఇప్పుడు ఈ సీఎం న్యాయ రాజధాని పెడతా అంటున్నారు. ఇంతకంటే అన్యాయం మరొకటి లేదు. సంగమేశ్వర ప్రాజెక్టు కట్టి ఉంటే 24 లక్షల ఎకరాలకు నీరు అందేది. రాయలసీమ నాయకులు మా ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారు. మా దగ్గర ఉన్న ఖనిజ సంపద మరెక్కడా లేదు. ఐరన్ ఓర్, బైరటీస్, మైనింగ్ కొల్లగొట్టుకు పోతున్నారు. పక్క రాష్ట్రం వాళ్లు వచ్చి ఇక్కడ పెత్తనం చేస్తున్నారు. స్థానిక యువతకు అన్యాయం చేసేలా బయటి వారికే ఉపాధి కల్పిస్తున్నారు. రాయలసీమ అంటే పెట్టుబడులు పెట్టే వారు రావడం లేదు. సినిమాల్లో మా ప్రాంతం వాళ్లను రౌడీలు, కబ్జా కోరులుగా చూపించి సొమ్ము చేసుకుంటున్నారు." అని బైరెడ్డి మండిపడ్డారు. రాయలసీమ నాయకులే ఆ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. " తిరుమల లాంటి ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం రాయలసీమలోనే ఉంది. మాకు అన్నీ ఉన్నాయి. లేనిదల్లా రాజకీయ నాయకుల దయ. మా ప్రాంతం వాళ్లు వలసలు పోయి మూటలు మోసి, కప్పులు కడిగి జీవనం సాగిస్తున్నారు. కేంద్రం, రాష్ట్రం కళ్లు తెరవాలి. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి ప్రధాని మోదీపై ఒత్తిడి తీసుకురావాలి. 'ఒక్క ఛాన్స్' అని ఓట్లు వేయించుకున్న జగన్.. రాయలసీమకు ఏమీ చేయలేదు. మా ప్రాంతానికి ఏం చేశారో చెప్పాలని జగన్‌ను అడుగుతున్నా. అప్పర్ భద్ర ప్రాజెక్టు రూ. 26వేల కోట్లతో కడుతున్నారు. మూడు రాష్ట్రాల్లో ఎనిమిది జిల్లాలకు ఈ ప్రాజెక్టు వల్ల నష్టం జరుగుతుంది. కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు వచ్చే పరిస్థితి ఉండదు. అప్పర్ భద్ర వల్ల రాయలసీమ నాశనం అవుతుందని సీఎం జగన్ కేంద్రానికి ఎందుకు చెప్పలేదు. నేడు రాయలసీమలో అప్పులు లేని కుటుంబం ఒక్కటి కూడా లేదు." అని బైరెడ్డి అన్నారు.

# గోదావరి జిల్లాల్లో వారాహి సక్సెస్

**పవన్‌తో కలసి నడిచేందుకు ప్రజలు సిద్ధం**

**ఓర్వలేకనే వైసిపి నేతల కువిమర్శలు**

**జనసేన నేత నాదెండ్ల మనోహర్**



గుంటూరు,జూలై3: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్ర గోదావరి జిల్లాల్లో ఊహించిన దాని కన్నా విజయవంతం అయ్యిందని జనసేన నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. వారాహకి వచ్చిన స్పందనతో అధికార పార్టీ తట్టుకోవడం లేదన్నారు. అందుకే పవన్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండపిడ్డారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. వారాహి యాత్ర చరిత్రలోనే అద్భుతమైన యాత్ర అని పేర్కొన్నారు. జనసేనతో కలిసి నడవాలని ప్రజల్లో స్పష్టత కనపడుతోందన్నారు. యాత్ర ద్వారా పవన్ కళ్యాణ్ అన్ని వర్గాల ప్రజలతో మాట్లాడి సమాచారం సేకరించారని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏమి చేసేది స్పష్టంగా ప్రజలకు వివరించారన్నారు. సంస్కారం లేని మనుషులు పాలన చేస్తే రాష్ట్రం ఇలానే ఉంటుందని విమర్శించారు. మీలోనే స్పందన లేనప్పుడు స్పందన కార్యక్రమాలు ఎందుకు జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. ప్రశ్నిస్తున్న ప్రజలపై, నాయకులపై వందల సంఖ్యలో కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. పవన్ కళ్యాణ్‌పై వైసీపీలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఎందుకు దూషణలకు దిగుతున్నారని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ చేయాల్సిన అవశ్యకత ఉందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు ద్వారా ప్రజల్లోకి పవన్ కళ్యాణ్ వెళ్తారని చెప్పారు. రెండో విడత వారాహి యాత్ర పశ్చిమ గోదావరిలోనే కొనసాగిస్తామని తెలిపారు. రెండో విడత యాత్ర త్వరలోనే ప్రకటిస్తామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# సర్పంచుల 'చలో తాడేపల్లి'లో ఉద్రిక్తత.. పలువురి అరెస్టు



విజయవాడ: ఏపీలో సర్పంచులు తలపెట్టిన పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తతలకు దారి తీసింది. ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ..తాడేపల్లిలోని పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి సర్పంచుల ఆందోళనకు దిగారు. దీంతో పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొంతమంది సర్పంచులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వైఖరిపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "హక్కుల కోసం పోరాడుతుంటే అరెస్టు చేస్తారా? రావాల్సిన బకాయిలు, నిధులు వెంటనే విడుదల చేయాలి. 20 మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించట్లేదు. నిధులు లేక గ్రామాల్లో రోడ్లు కూడా వేయలేని దుస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న నిధులు పంచాయతీ ఖాతాల్లో వేయాలి" అని సర్పంచులు డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

మంగళవారం 04-07-2023

## ఆశ్చర్యం కలిగించని మహా పరిణామాలు!

దేశంలో అధికారమే పరమావధిగా జరుగుతున్న చీలికల గురించి..పెదవి విరుస్తున్న ఆయా పార్టీలు గతంలో నూ..ఇప్పుడు జరిగిన, జరుగుతున్న పరిణామాలపై చర్చించాలి. మహారాష్ట్రలో జరిగిన తిరుగుబాటు రాజకీయాలు మన ప్రసాజ్వామ్య వ్యవస్థలో కొత్తగా జరుగుతున్న పరిణామాలు కావని కూడా గుర్తించాలి. శరద్ పవార్ కాంగ్రెస్‌ను చీల్చి బలయకు వచ్చిన వారే. కాంగ్రెస్ హయాంలోనే ఇలాంటి అనేకానేక అవలక్ష ణాలు మన ప్రజాస్వామ్యంలో చోటు చేసుకున్నారు. నీరు పల్లమెరుగు..అన్న రీతిలో అధికారంలో ఉన్న పార్టీవైపు ఆకర్శితులు కావడం సర్వసాధారణంగా మారింది. అధికారం కోసం అందరూ ఆరాటపడుతున్న వారే. ఈ చీలికలను నిరోధించడానికి పటిష్టమైన చట్టాలు అసవరం. వాటి గురించి ఎవరు కూడా చర్చించ దం లేదు. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మూకు మ్మడిగా ఖండించివుంటే ఇలా జరిగేవి కాదు. ఇకపోతే ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఐక్యంగా నిలిచేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న ప్రయత్నాలకు ఎన్సీపీలో జరిగిన పరిణామాలు షాక్ కలిగించాయి. కూటమిలో ప్రధాన నేతగా ఉన్న శరద్ పవార్ పార్టీలో చీలిక జరగడంతో నేతల్లో ఆందోళన వ్యక్తం కావడం సహజం. ఎన్సీపీలో చీలిక ప్రతిపక్షాలు కూటమికి పెద్ద ఎదురు దెబ్బేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలు, ఆ తర్వాత మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ చీలిక వారిలో ఆందోళన కలిగించడం కూడా సహజమే. రాజకీయాల్లో తలపండిన శరద్ పవార్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై గంభీరంగా ప్రకటనలు చేస్తున్నప్పటికీ ఆయనలోనూ ఆందోళన ప్రస్ఫుటంగా కన్పిస్తున్నది. మహారాష్ట్రలో ఆదివారం అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్న కారణంగా అధికారం కోసం స్థానికంగా నేతలు అర్రులు చాస్తున్నారనే చెప్పాలి. తెలంగాణ లోనూ కాంగ్రెస్ నుంచి అనేకమంద ఎమ్మెల్యేలు అధికార టిఆర్‌ఎస్‌లో చేరారు. అసెంబ్లీలో విపక్ష నేతగా ఉన్న నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఎన్‌సిపి కీలక నేత అజిత్‌పవార్ తన మద్దతుదారులతో కలిసి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని అధికార కూటమిలో చేరారు. శివసేనను ఏక్‌నాథ్ చీల్చితే..ఇప్పుడు అజిత్ పవార్ ఎన్సీపిని చీల్చారు. గతంలో మధ్యప్రదేశ్‌లో ఇలాగే జరిగింది. రాజస్థాన్‌లో చీలిక దాకా వచ్చి ఆగిపోయింది. అజిత్ పవార్ తన మద్దతుదారులతో కలిసి గవర్నర్‌ను కలవడం, వెంటనే మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. ఆయనతో పాటు మరో ఎనిమిది మంది ఛగన్ భుజ్‌బల్, దిలీప్ వాల్సే పాటిల్ హసన్ ముష్రిఫ్, ధనంజయ్ ముండే, అదితి తట్కరే, ధర్మారావు అట్రమ్, అనిల్ పాటిల్, సంజయ్ బన్సోడే కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. కాగా శరద్ పవార్‌కు గట్టి మద్దతుదారులుగా భావిస్తున్న ఛగన్ భుజ్‌బల్, వాల్సేపాటిల్ లు కూడా మంత్రులుగా ప్రమాణం చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. దీంతో అజిత్ పవార్‌పై ఇన్నాళ్లుగా ఉన్న అనుమానాలు ఇప్పుడు నిజమైనాయి. అంతకు ముందు పార్టీ ఎంఎల్‌ఎలు, నేతలతో అజిత్‌పవార్ తన నివాసం దేవగిరిలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే సహా పలువురు ఎన్‌సిపి నేతలు హాజరయ్యారు. అయితే ఈ సమావేశంనుంచి సూలే అర్ధంతరంగా బైటికి వెళ్లిపోయారు. అనంతరం అజిత్ పవార్ రాజ్‌భవన్‌కు తరలి వెళ్లగా ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే అజిత్ పవార్‌కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వచ్చాయి. రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదానుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు అజిత్‌పవార్ ప్రకటించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. అజిత్ పవార్ నివాసంలో ఎన్‌సిపి నేతల సమావేశం గురించి తనకు తెలియదని పుణెలో ఉన్న శరద్‌పవార్ చెప్పడం గమనార్హం. పాట్నాలో ఇటీవల జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో శరద్‌పవార్‌తో పాటుగా ఆయన కుమార్తె, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుప్రియా సూలే పాల్గొనడం అజిత్‌పవార్, ఆయన మద్దతుదారులకు ఆగ్రహం తెప్పించిందని, దాని ఫలితమే ఈరోజు పరిణావూలని అజిత్ పవార్ సన్నిహిత వర్గాలు తెలియజేశాయి. ఎన్‌సిపిలోని మొత్తం 53 మంది ఎంఎల్‌ఎలలో 40 మంది ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని మహారాష్ట్ర బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ బవన్‌కులే చెప్పారు. ఏడాది క్రితం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో అప్పటి ఉమ్మడి శివసేనలో తిరుగుబాటు చోటు చేసుకోవడంతో ఉద్ధవ్ థాక్రే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడి( ఎంవిఎ) ప్రభుత్వం కూలిపోయిన విషయం తెలిసిందే. 2022 జూన్ 30న షిండే ముఖ్యమంత్రిగా బిజెపి నేత దేవేంద్ర ఫడ్నవిస్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడం తెలిసిందే. ఏడాది తిరక్కుండానే ఇప్పుడు అజిత్ పవార్ కారణంగా ఎన్‌సిపిలో తిరుగుబాటు చోటు చేసుకోవడం గమనార్హం. ఏడాదిలో రెండు పెద్ద పార్టీలను చీల్చిన ఘనత బిజెపికి దక్కింది. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీనుంచి దాదాపు 40 మంది ఎంఎల్‌ఎలను తీసుకుని అధికార బిజెపిశివసేన కూటమి ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ మరో బాంబు పేల్చారు. ఎన్‌సిపి గుర్తు, పార్టీ తమవేనని ప్రకటించుకున్నారు. ఒక పార్టీగానే తాను, ఇతర ఎన్‌సిపి ఎంఎల్‌ఎలు మహారాష్ట్ర ప్రభుత్వంలో చేరామని, ఎన్‌సిపి గుర్తుపైనే భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోను పోటీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీతో కలిసి అధికారాన్ని పంచుకోవాలన్న తన నిర్ణయాన్ని అజిత్ పవార్ సమర్థించుకున్నారు. దేశాభివృద్ధి కోసమే తాము షిండే ప్రభుత్వంలో చేరాలని నిర్ణయించుకున్నామని చెప్పిన ఆయన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తారు. మొత్తంగా అవకాశవాద రాజకీయాలకు ఇవే మొదలు కాదూ..ఇవే అంతిమం కూడా కావు. దేశంలో అధికార కేంద్రం చుట్టూ అవకాశవాద రాజకీయాలు పరిభ్రమిస్తూనే ఉంటాయి. అలాగే రాజకీయాల్లో విశ్వాసం కలిగిన వ్యక్తులు ఉంటారని అనుకోవడం కూడా భ్రమే.

## 5.వ తేదీన జరిగే జిల్లా ట్రాన్స్పోర్ట్ వర్క్ షాప్ జయప్రదం చేయండి.




కర్నూలు, జులై 3విభారె న్యూస్ :ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సిఐటియు పిలుపు. ఆటో, లారీ ,లైట్ మోటర్ వెహికల్ డ్రైవర్ల ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, హెయిర్ విత్ డ్రైవర్లు,ఓనర్ల సమస్యలు పరిష్కరించలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా ట్రాన్స్పోర్ట్ కార్మికులు రానున్న కాలంలో పోరాటాలకు సిద్ధం కావాలని. ట్రాన్స్పోర్ట్ రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్న భారాలను కార్మికుల్లోకితీసుకెళ్లడానికి ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటలకు కార్మిక కర్షక భవన్సిఐటియు కార్యాలయం నందు జరిగే ఆలిండియా మోటార్ వర్కర్స్ ఫెడరేషన్,( ఏ ఐ ఆర్ టి డబ్ల్యు ఎఫ్ )సిఐటియు.జిల్లా వర్క్ షాప్ ను జయప్రదంచేయాలని ఈ వర్క్ షాప్ కు ఆలిండియా మోటార్ వర్కర్స్ యూనియన్× ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ .లక్ష్మయ్య గారు ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి అంజిబాబు పిఎస్ రాధాకృష్ణ ఈ సమావేశానికి హాజరవుతున్నారని ఈ సమావేశం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి జిల్లాలోని ఆటో లారీ లైట్ మోటర్ వెహికల్ డ్రైవర్లు ఓనర్లు అధికసంఖ్యలో పాల్గొని ఈ వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.తిమ్మప్ప కే ప్రభాకర్ నగర కార్యదర్శులు బి రాధాకృష్ణ పి మహమూద్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ట్రాన్స్పోర్ట్ రంగంపై వగవడినట్లు ఈ మధ్యకాలంలోజీవో 21 పేరుతో అనేక విధాలుగా భారాల మీద భారాలు వేస్తూ వేల కోట్ల రూపాయలు ఈ రంగంపై ప్రభుత్వాలు పిండుకుంటున్నాయని కనీస సౌకర్యాలు కూడా డ్రైవర్లకు అందడం లేదని ఈ చలానా తో ఆటో డ్రైవర్లను వేధింపులకు గురి చేస్తున్నారని అధిక చలానాలు 25% త్రైమాక్షిక పనులను పెంచుతూ రవాణా రంగాన్ని దివాలా తీసే విధంగా ఈ ప్రభుత్వాలు విహరిస్తున్నాయని ప్రభుత్వం చేసే విధానాలకు వ్యతిరేకంగా రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాల వైపు ట్రాన్స్పోర్ట్ రంగా కార్మికులను మళ్లించడానికి ఈనెల 5వ తేదీ బుధవారం కార్మిక కర్షక భవన్ సిఐటియు కర్నూల్ కొత్త బస్టాండ్ కార్యాలయం నందు జరిగే ట్రాన్స్పోర్ట్ రంగా కార్మికుల జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని వారు కోరారు ఈ సమావేశానికి ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ఓనర్లు ,లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్లు, స్కూల్ బస్సుస్సు డ్రైవర్లు, హెర్బస్ డ్రైవర్లు, అంబులెన్స్ డ్రైవర్లు వివిధ రకాల డ్రైవర్లు అందరూ పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం ×చేయాలని వారు కోరారు. కె .ప్రభాకర్ ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నూల్...

## 36 గంటల ధర్నాకు వాల్ పోస్టర్లు విడుదల

సీఐటీయూనాయకులు



నంద్యాల మా ప్రతినిధి జూలై 03 విభారె న్యూస్ :-పిల్లలుకు గర్భిణీలకు బాలింతలకు న్యాయం చేయాలని ఐసిడిఎస్ పథకానికి డబ్బులు కేటాయింపు పెంచాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 2023 జూలై 10 11 వ తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి ఏసురత్నం ఏ నాగరాజు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నిర్మలమ్మ లు ముఖ్యఅతిథిగా హాజరైనారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పిల్లలు, గర్భిణీ స్త్రీలు బాలింతలకు ఉపయోగపడే పథకాన్ని క్రమంగా దూరం చేసే ప్రయత్నం చేస్తుందని గర్భిణీ స్త్రీలు, పిల్లలు, బాలింతలకు డబ్బులు కేటాయింపులు పెంచాలని, అంగన్వాడీ విద్యను బలోపేతం చేయాలని, పిల్లలకు యూనిఫామ్ అమ్మఒడి అమలు చేయాలని, గర్భిణి బాలింతలకు ఇస్తున్న రేషన్, ఆయిల్ ఇతర సరుకుల చార్జీలు పెంచాలని, నాణ్యమైన ఆహారం అరఫరా చేయాలని, ప్రతి నెల ఒక గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, సెంటర్లలో వంట చేయటానికి గ్యాస్ పొయ్యిలు వంట పాత్రలు సరఫరా చేయాలని తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, ఉత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అంగన్వాడీ ఉద్యోగులకు కనీసం వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఈనెల 11వ తేదీలలో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటలు ధర్నా నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో ఉన్న అంగన్వాడి టీచర్లు ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం 36 గంటల ధర్నా వాల్ పోస్టులను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి బాల వెంకట్ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురా లు డి, నిర్మలమ్మ,, వెంకటలక్ష్మి, సునీత శైలజ, నాగలక్ష్మి తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు అంగన్వాడి యూనియన్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## కుటుంబ పాలన అంతంకోసం పోరు

దేశంలో బిజెపికి తిరుగులేదు

మాజీ ఎమ్మెల్సీ రామచంద్రారావు



హైదరాబాద్,జులై3 : త్వరలోనే తెలంగాణలో కూడా కుటుంబ పాలన అంతమవుతుందని బిజెపి నేతల, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రరావు తెలిపారు. వచ్చే 30 నుంచి 40 ఏళ్ల పాటు బీజేపీనే దేశంలో అధికారంలో ఉంటుందని, ప్రతిపక్షాన్ని ఇప్పటికే ప్రజలు మూలన కూర్చోబెట్టారని విమర్శించారు. కుటుంబ పాలన, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై ప్రజల్లో చర్చ జరుగుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా రాజకీయాల్లో కుటుంబ రాజకీయాలు, జాతి, కులమత ప్రాంత వాదాలను నిరోధించాల్సిన అవసరం ఉందని అన్నారు. పనితీరు ఆధారిత పాలన, అభివృద్ధితో కూడిన పాలనపైనే బీజేపీ రాజకీయం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రధాన మంత్రి మోదీ ఫోబియా పట్టుకుందని విమర్శించారు. పార్టీలో ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పాలని కాంగ్రెస్ సభ్యులు పోరాడాలని అన్నారు. సబ్ కే సాత్ సబ్ కా వికాస్ అన్నదే తమ పార్టీ నినాదం అందుకు అనుగుణంగానే నిర్ణయాలుంటాయన్నారు. తెలంగాణపై కేంద్ర విధానం ఏ విధంగా ఉండబోతోంది.. తాము అధికారంలోకి వస్తే ఏమేం చేస్తారనే విషయాలపై తమకు స్పష్టత ఉందని ఆయన అన్నారు. కుటుంబ పాలన, అవినీతి సర్కార్ ను ప్రజలు క్షమించరని నేతలు అన్నారు. రాష్ట్రంలో ఉద్యమ ఆకాంక్షలు నెరవేరటంలేదన్నారు. జనం బీజేపీ వైపు చూస్తున్నారని.. బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే విషయంపై ఫోకస్ పెట్టాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతిఒక్కరు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికీ అధికారం తమదేననే భ్రమలో ఉంటున్నారని కేసీఆర్ పై విమర్శలు చేశారు. ప్రపంచం మొత్తం మోడీని గొప్పనేతగా కీర్తిస్తుంటే.. బిఆర్ఎస్ నేతలు చిల్లర కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం అందించిన సాయం తీసుకుని కూడా విమర్శలు చేస్తున్నారని విమర్శించారు.

## పోలీసు స్పందనకు 120 ఫిర్యాదులు

ఫిర్యాదిదారులు సంతృప్తి చెందేలా చట్ట పరిదిలో న్యాయంచెయ్యండి .....

జిల్లా ఎస్పీ. శ్రీ కె.రఘువీర్ రెడ్డి




నంద్యాల మా ప్రతినిధి జూలై 03 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి 120 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ,స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని ,స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో సివిల్ తగాదాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు,ఉధ్యోగము పేరుతో మోసాలు మొదలగునవి ఉన్నాయని తెలిపారు. ఫిర్యాదులలో కొన్ని.. కర్నూలు జిల్లా తాండ్రపాడు వద్ద గల శ్రీ అద్వి ఏజన్సీ ట్రైనింగ్ చేసినాను ట్రైనింగ్ చేయు సమయంలో గవర్నమెంట్ స్కూల్ నందు ఉద్యోగం ఇప్పిస్తానని 2,50,000/- రూపాయలు సత్యనారాయణ మరియు రతన్ రాజు లకు డబ్బులు ఇవ్వడం జరిగింది. కానీ వారు ఉధ్యోగము ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినరాని నాకు న్యాయం చెయ్యండి అని గోస్పాడు మండలం చింతకుంట గ్రామానికి చెందిన ఎన్ .సువర్ణ జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామం నందు నాయొక్క పొలంలో బోయ మద్రి నాయుడు అనువ్యక్తి దౌర్జన్యంగా జూన్ 2022 నుండి పొలం వేసుకుంటూ నాకు రావలసిన కౌలు ఇవ్వడము లేదని (కౌలు సుమారు 70,600/-)నాకు కౌలు ఇప్పించి న్యాయం చెయ్యండి అని నంద్యాల టెక్కే కు చెందిన తంబళ్ల.గాయత్రి జిల్లా ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు .స్పందన ఫిర్యాదులపై అదికారులు తీసుకున్న చర్యలను జిల్లా కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని మరియు ప్రతి సోమవారం ప్రతి పోలీసు స్టేషన్ మరియు సర్కిల్ ఆఫీసులలో డీయస్పీ ఆఫీసులలో స్పందన కార్యాక్రమం నిర్వహించి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జేవి సంతోష్ , సీఐ దస్తగిరి బాబు పాల్గొన్నారు.

## నిరంతర సాధన తోనే ఉన్నత శిఖరాలకు రూరల్ సీఐ మోహన్ రెడ్డి

ఎమ్మిగనూరు టౌన్ జులై 3 విభారె న్యూస్‌విద్యార్థులు చదువుపై ధ్యాసతో నిరంతరం సాధన చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను పదవులను సాధించగలరని ఎమ్మిగనూరు రూరల్ సీఐ మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బనవాసులో ఉన్న ఏపీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన నగదుతో పాటు మూమెంట్లను అందజేశారు. గురుకుల పాఠశాలలో ఏర్పాటు అయినా విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ ఉండాలని ఈ దశలో కష్టపడితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. మొదటి ర్యాంకు విద్యార్థికి రూ5,000 రెండవ ర్యాంకు విద్యార్థికి రూ3,000 మూడవ ర్యాంకు విద్యార్థికి రూ2,000 చొప్పున నగదు బహుమతితో పాటు మమతలను అందజేశారు. విద్యా బోధన చేసిన గురువులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అరుణ రూరల్ ఎస్సై నిరంజన్ రెడ్డి పోలీస్ సిబ్బంది సుధాకర్,చంద్ర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా...



హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ అలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. దీన్నే తెలంగాణ విమోచనోద్యమంగా పిలుస్తారు. తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర వినగానే మొదటగా గుర్తొచ్చేది తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య. 1927లో వరంగల్లు జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకందార్ల కుటుంబములో జన్మించాడు. ఇతని అన్న దొడ్డి మల్లయ్య కమ్యూనిస్టు పార్టీ గ్రామ నాయకుడు. విసునూర్ దేశ్‌ముఖ్ రామచంద్రా రెడ్డి తల్లి జానకమ్మా దొరసాని. ఆమె కడికవెండిలో వుండేది. ఈమె ప్రజల పట్ల అతి క్రూరంగా వ్యవహరించేది. మనషులను వెట్టిచాకిరి చేయించడంలో వడ్డీలు వసూలు చేయడంలో రకరకాల శిక్షలు, జరిమానాలు విధించడంలో పేరుగాంచింది. వెట్టి చాకిరికి దోపిడికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ

**భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు భాసిన తొలి అమరుడు మన దొడ్డి కొమురయ్య**

**-నేడు ఆయన వర్ధంతి**

పోరాట సేనాని ఆరుట్ల రాంచంద్రారెడ్డి, కడివెండి వెళ్లి ఆంధ్ర మహా సభ సందేశాన్ని ప్రజలకు వినిపించాడు. దీంతో గ్రామంలో సంఘమేర్పడింది. ఉత్సాహంగా యువతీ యువకులు ముందుకొచ్చారు. దిన దినంగా కడివెండిలో సంఘం బలంగా అయింది. వెట్టచాకిరిని నిర్మూలించారు. దొరలు, విసునూర్ ల ఆటలను అరికట్టించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననూ నిజాం సంస్థానంలోని ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లేకపోవడాన్ని ఇక్కడి ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. దేశమంతటా స్వాతంత్ర్యోత్సవాలతో ప్రజలు ఆనందంతో గడుపుచుండగా నిజాం సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో కూరుకుపోయారు. 1946 జులై 2 న విసునూర్ నైజాం అల్లరి మూకలు రౌడీలతో 40 మంది వాచ్చారు. ప్రజలంతా ఏకమై కర్రలు, బడిశెలు, గునపాలు అందుకుని విసునూర్, నిజాం, రజాకర్లను తరిమికొట్టారు. నైజాం అల్లరి మూకలు, విసునూర్ తుపాకి తూటాలకు నేలరాలిన అరుణతార, తెలంగాణ విప్లవంలో చెరగని ముద్రవేసుకున్నాడు దొడ్డి కొమురయ్య. మరణ వార్త జనగాం ప్రాంత ఆంధ్రమహాసభ కార్యకర్తలందరకీ విషాదకరమైన వార్తయింది. దేశ్‌ముఖ్, విసు నూర్ ఆగడాలన ఎదుర్కోవవడానికి పాలకుర్తి ప్రాంతం నుంచి యాదగిరిరావు, నిర్మల్ కృష్ణమూర్తి, నాయకత్వంలో ఆరు వేల మంది ప్రజాసైన్యం దొడ్డి కొమరయ్య మృతదేహానికి పోస్టుమార్టం జరిగింది. వేలాది మంది జనం నాయకత్వంలో అంతిమ యాత్ర జరిగింది

# జైల్లో ఉండాల్సిన అవినీతి నేతలు ప్రభుత్వంలో ఉన్నారు : సంజయ్ రౌత్



ముంబై : ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్‌ను వీడి ఆయన మేనల్లుడు అజిత్ పవార్ బీజేపీతో చేతులు కలపడం మహారాష్ట్ర రాజకీయాల్లో బ్లాక్ డేగా శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అభివర్ణించారు. అవినీతి నేతలు జైల్లో ఉండాలని, కానీ ఇప్పుడు వారు ప్రభుత్వంలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అజిత్ పవార్ మరో 9 మంది ఎమ్మెల్యేలతో కలిసి మహారాష్ట్ర సర్కార్‌లో మంత్రులుగా కొలువు తీరడంతో ఎన్సీపీలో చీలిక అనివార్యమైంది. మరోవైపు పార్టీ ఫిరాయించిన తొమ్మిది మంది నేతలపై అనర్హత వేటు వేయాలని లేకుంటే వీరు పార్టీ ప్రయోజనాలను పణంగా పెడతారని పార్టీ క్రమశిక్షణా కమిటీ నిర్ణయించింది. ఎన్సీపీ అధినేత సహా పార్టీ నేతలకు ఎలాంటి సమాచారం లేకుండా గుట్టుగా వీరు ఫిరాయింపులకు పాల్పడినందున వీరిపై అనర్హత వేటు తప్పదని కమిటీ తీర్మానించింది. కాగా మహారాష్ట్ర అసెంబ్లీలో తమ పార్టీ ఎమ్మెల్యేల సంఖ్య 53 కాగా, వారిలో 9 మంది పార్టీ ఫిరాయించగా మిగిలిన ఎమ్మెల్యేలందరూ తమతో ఉన్నారని ఎన్సీపీ చీఫ శరద్ పవార్ స్పష్టం చేశారు. తిరిగి పార్టీలోకి వచ్చేందుకు తాము వారికి అవకాశం ఇచ్చామని, పార్టీలోకి తిరిగిరాని ఎమ్మెల్యేలపై చర్యలు తప్పవని పవార్ హెచ్చరించారు. బీజేపీ-షిండే శివసేన సర్కార్‌లో అజిత్ పవార్, మరో 8 మంది ఎమ్మెల్యేలు చేరిన అనంతరం అజిత్ పవార్ తనను మోసగించాడని ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ వ్యాఖ్యానించారు.

# బీజేపీని అధికారం నుంచి దించడమే అందరి లక్ష్యం : అఖిలేష్ యాదవ్



హైదరాబాద్ : కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీని గద్దె దింపాలంటే విపక్షాలన్నీ ఏకం కావాలని సమాజ్‌వాడీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సమావేశం నిమిత్తం హైదరాబాద్ చేరుకున్న అఖిలేష్ యాదవ్.. బేగంపేట ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. భారతీయ జనతా పార్టీని గద్దె దించడమే విపక్షాల లక్ష్యం అని అఖిలేష్ ఉద్ఘాటించారు. బీజేపీ వ్యతిరేకులను కలుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విపక్షాల పోరాటంపై కేసీఆర్‌తో చర్చించేందుకు వచ్చానని తెలిపారు. అందరి లక్ష్యం కూడా బీజేపీని అధికారం నుంచి దించడమే అని స్పష్టం చేశారు. కేసీఆర్‌తో భేటీ తర్వాత అన్ని విషయాలు మాట్లాడుతాను అని అఖిలేష్ వెల్లడించారు.

# కాంగ్రెస్ అంటేనే స్కాంల పార్టీ.. రాహుల్ మెచ్యూరిటీ లేని లీడర్: మంత్రి పువ్వాడ



హైదరాబాద్: కాంగ్రెస్ అంటేనే స్కాంల పార్టీ అని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. ఆ పార్టీ నాయకులు అవకాశవాదులని విమర్శించారు. తెలంగాణకు ద్రోహం చేసిన పార్టీ కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం సభలో కాంగ్రెస్‌లో చేరినవారంతా అవకాశ వాదులేనని చెప్పారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్ష కార్యాలయంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీ మెచ్యూరిటీ లేని లీడరని విమర్శించారు. నాయకత్వం వద్దని పక్కకు జరిగిన నేత రాహుల్ అని చెప్పారు. కాంగ్రెస్‌ను నట్టేట ముంచి పక్కకు జరిగిన నేత ఖమ్మం వచ్చి మాట్లాడారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కనీసం పోటీ ఎందుకు ఇవ్వలేకపోయిందని ప్రశ్నించారు. అక్కడ బీజేపీతో మ్యాచ్ ఫిక్సింగ్ జరగలేదా అని నిలదీశారు. ఆ పార్టీ నేతల ఇండ్లపై ఐటీ, ఈడీ రైడ్లు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో భూమి నుంచి ఆకాశం వరకు అన్నింట్లో కుంభకోణమేనని ఆరోపించారు. ఖమ్మం సభ సందర్భంగా ఆ పార్టీలో చేరిన నేతల్లో ఎవరికీ బీఆర్ఎస్ అన్యాయం చేయలేదని స్పష్టం చేశారు. తెల్లం వెంకట్రావ్, పిడమర్తి రవి, కోరం కనకయ్య టికెట్ ఇచ్చినా గెలవలేదని చెప్పారు.

# రిమోట్ గాంధీగా మారిన రాహుల్ గాంధీ: మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ రిమోట్ గాంధీగా మారిపోయారని మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఇక్కడి సన్నాసులు ఏది రాసిస్తే అది చదివేందుకు రాహుల్ అవసరం లేదని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదని విమర్శించారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కలిసి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఖమ్మం సభలో రాహుల్ వ్యాఖ్యలు చూస్తే ఆయన పప్పే అనేది నిజమని తేలిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి పథకాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఉన్నాయా అని నిలదీశారు. ఛత్తీస్‌గఢ్‌లో వృద్ధాప్య పెన్షన్ రూ.500, రాజస్థాన్‌లో రూ.750 ఇస్తున్నారని అదే తెలంగాణలో వికలాంగులకు రూ.4వేలు ఇస్తున్నామని చెప్పారు. ముందుగా కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో రూ.4 వేలు పింఛన్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో అవినీతికి అడ్రస్‌గా మారిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందే రూ.80 వేల కోట్లతో అని, దీనిలో లక్ష కోట్ల రూపాయల అవినీతి ఎలా జరుగుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ హయాంలో జరిగినన్ని స్కాములు ఎక్కడా జరుగలేదని, మీరు స్కాములకు రారాజులని విమర్శించారు. రాహుల్ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, మాజలు జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. దేశంలో మార్పుకోసం వచ్చిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. తామెవరికీ ఏ టీమ్, బీ టీమ్ కాదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీయే ఏ టీమ్, బీ టీమ్‌గా మారుతున్నారని విమర్శించారు. ఈటల, రేవంత్‌రెడ్డి రహస్య భేటీ నిజం కాదా అని నిలదీశారు. ఎవరు, ఎవరికి బీ టీమో ఇప్పుడు చెప్పాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల అవసరాలు, కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు అవకాశవాదులని మంత్రి పువ్వాడ అజయ్ విమర్శించారు. తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉన్నారని చెప్పారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 100 స్థానాలు గెలుచుకుంటుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాంగ్రెస్‌లో చేరినవారంతా ప్రజలు తిరస్కరించినవాళ్లేనని విమర్శించారు.

# ఎస్‌బీఐ కస్టమర్లకు అదిరిపోయే శుభవార్త..

**కార్డ్ లేకున్నా ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేయొచ్చు**







దేశీయ ప్రభుత్వ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. వినియోగదారుల కార్యకలాపాల్ని మరింత సులభతరం చేసేందుకు యోనో యాప్‌లో ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూనే ఉంది. తాజాగా యోనో యాప్‌లో యుపీఐ కార్యకలాపాలు నిర్వహించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. దీంతో కస్టమర్లు స్కాన్ అండ్ పే, పే బై కాంటాక్ట్స్, రిక్వెస్ట్ మనీ వంటి సర్వీసుల్ని వినియోగించుకోవచ్చు. అంతేకాదు చేతిలో ఏటీఎం కార్డ్ లేకుండా యోనో యాప్‌లో క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి ఏటీఎం నుంచి డబ్బుల్ని డ్రా చేసుకోవచ్చు. ఎస్‌బీఐ 68వ వార్షికోత్సవం సందర్భంగా తాజాగా ఈ అప్డేట్‌లు చేసింది. ఇతర బ్యాంకుల కస్టమర్లు కూడా యోనో యాప్ ద్వారా సేవలు పొందొచ్చు. ఎస్‌బీఐ ఇంటర్ ఆపరేబుల్ కార్డ్ లెస్ క్యాష్ విత్ డ్రాయల్ చేసుకోవచ్చు. ఈ కొత్త క్యాష్ విత్ డ్రాయల్ సర్వీసుల ద్వారా ఇతర బ్యాంకుల కస్టమర్లు సైతం బెనిఫిట్ పొందవచ్చు. వీటితో పాటు ట్రాన్సాక్షన్‌లు, షాపింగ్‌లు ఇతర చెల్లింపులు సైతం ఈ యోనో యాప్‌లో చేసుకునే వెసలు బాటు కల్పిస్తున్నట్లు ఎస్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. మరి యూపీఐ వినియోగంతో ఎంత సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తుందనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

# పంట కాలువలోకి దూసుకెళ్లిన ఆటో

కొత్తపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మూడేకుర్రు పంచాయతీ పరిధిలోని చిట్టూరివారిపాలెం వద్ద పంటకాలువలోకి ఆటో దూసుకెళ్లింది. అమలాపురం నుంచి ప్రయాణికులతో రావులపాలెం వెళుతున్న ఆటో ఒక్కసారిగా కాలువలోకి వెళ్లిపోయింది. వెంటనే స్థానికులు ఆటోలో ఉన్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

# పాక్‌లో జాక్ మా రహస్య పర్యటన..!

ప్రముఖ బిలియనీర్, ఈ కామర్స్ దిగ్గజం అలీబాబా వ్యవస్థాపకుడు జాక్ మా తాజాగా పాకిస్థాన్ లో ప్రత్యక్షమయ్యారు. ఈ విషయాన్ని పాక్ ఇంగ్లీష్ మీడియా సంస్థ ది ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్ తెలిపింది. జాక్ మా పర్యటన గురించి బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్ మెంట్ ) మాజీ ఛైర్మన్ మహమ్మద్ అజ్ఫర్ అహ్సాన్ ( చెప్పినట్లు ది ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్ వెల్లడించింది. జూన్ 29న జాక్ మా పాకిస్థాన్ లాహోర్ కు చేరుకున్నట్లు తెలిపింది. 23 గంటల పాటు ఆయన అక్కడే బస చేసినట్లు పేర్కొంది. ప్రముఖ విమానయాన సంస్థ జెట్ ఏవియేషన్ కు చెందిన ప్రైవేట్ జెట్ పీవీ-సీఎమ్ఏలో పాక్ కు చేరుకున్నట్లు చెప్పారు. అనంతరం 30వ తేదీన మా తిరిగి వెళ్లిపోయినట్లు సంస్థ తెలిపింది. జాక్ మాతో పాటు మరో ఏడుగురు వ్యాపార వేత్తలు కూడా ఈ పర్యటనలో పాలు పంచుకున్నారు. వారిలో ఐదుగురు చైనాకు చెందిన అధికారులు కాగా, ఒకరు డెన్మార్క్ కు చెందిన వారు, మరొకరు అమెరికా దేశస్తుడు. వీరంతా హాంకాంగ్ లోని కమర్షియల్ ఏవియేషన్ సెక్టార్ నుంచి చార్టెడ్ విమానంలో నేపాల్ కు వచ్చి.. అక్కడి నుంచి పాకిస్థాన్ చేరుకున్నారు. కాగా, జాక్ మా పాకిస్థాన్ లో 23 గంటలపాటు బస చేసినప్పటికీ అధికారులతో చర్చలు జరపలేదు. అదే సమయంలో మీడియాకు కూడా దూరంగా ఉన్నారు. అతను ఓ ప్రైవేట్ ప్రాంతంలో బస చేసినట్లు తెలుస్తోంది. ఈ పర్యటనపై గోప్యత పాటిస్తున్నప్పటికీ రాబోయే రోజుల్లో దాని సానుకూల ఫలితాలు పాక్ లో కనిపిస్తాయని భావిస్తున్నారు. మరోవైపు జాక్ మా తన బృందంతో కలిసి పాకిస్థాన్ లో పర్యటించడంపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పాకిస్థాన్ లో వ్యాపార అవకాశాలను అన్వేషించేందుకే అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇది వ్యక్తిగత పర్యటన మాత్రమే అని అహ్సాన్ తెలిపినట్లు ది ఎక్స్ ప్రెస్ ట్రిబ్యూన్ పేర్కొంది. అలీబాబా గ్రూప్‌ను స్థాపించి అపరకుబేరుడిగా ఎదిగిన జాక్‌మా.. 2020 చివరిలో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లో పడ్డారు. ఓ పబ్లిక్ మీటింగ్‌లో మాట్లాడుతూ చైనా రెగ్యులేటరీ సిస్టంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత చైనా అధికారులు జాక్‌మాకు చెందిన కంపెనీలపై వరుసగా దాడులు చేశాయి. ఆర్థిక పరంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి. ప్రభుత్వ ఆగ్రహంతో అలీబాబా, యాంట్ గ్రూప్ తీవ్రంగా నష్టపోయాయి. అదనపు నిధుల సేకరణ లక్ష్యంగా యాంట్ గ్రూప్ ప్రతిపాదించిన ఐపీవోనూ చైనా నియంత్రణ సంస్థలు అడ్డుకున్నాయి. ఈ ఐపీవో ద్వారా 37 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు జాక్ మా కానీ, చైనా సర్కార్ కఠిన వైఖరి.. ప్రభుత్వ పెద్దల చర్యలతో 2021 చివర్లో ఆయన చైనాను వీడారు. ఆ తర్వాత జాక్ మా బయట ప్రపంచానికి కనిపించిన దాఖలాలు లేవు. జపాన్ ఆస్ట్రేలియా , థాయ్‌లాండ్ దేశాల్లో జాక్ మా అప్పుడప్పుడు కనిపించారు. అందుకు సంబంధించిన ఫొటోలు అప్పట్లో వైరల్ అయ్యాయి కూడా. అలా దాదాపు ఏడాదిన్నరగా విదేశాల్లో ఉన్న జాక్ మా ఈ ఏడాది మార్చి నెలలో తిరిగి చైనాలో అడుగుపెట్టారు.



# బండి సంజయ్‌కు ఢిల్లీ నుంచి పిలుపొస్తుందా?

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర భాజపా అధ్యక్షుడు బండి సంజయ్‌కు అధిష్ఠానం నుంచి పిలుపు వచ్చే అవకాశముందని ఆ పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గత కొద్దిరోజులుగా రాష్ట్ర భాజపా అధ్యక్షుడి మార్పు జరగనుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సంజయ్‌కు కేంద్రమంత్రి పదవి ఇచ్చే అవకాశముందనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్ష పదవికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం హనుమకొండలో సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మోదీ సభకు అధ్యక్షుడి హోదాలో వస్తానో.. లేదో తెలియదు. హైకమాండ్ నిర్ణయమే శిరోధార్యం. మోదీ సభను విజయవంతం చేయాలి" అని కార్యకర్తలతో ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో సంజయ్‌కు దిల్లీ నుంచి పిలుపు రావొచ్చనే ఊహాగానాలకు మరింత బలం చేకూరుతోంది. బండి సంజయ్ నేడు ముంబయి పర్యటనకు వెళ్లారు. అక్కడి ముంబ మహాదేవి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. భాజపా అధిష్ఠానం నుంచి సాయంత్రంలోపు సంజయ్‌కు పిలుపు రావొచ్చని ప్రచారం జరుతోంది. ఈ నేపథ్యంలో పిలుపు వస్తే సంజయ్ ముంబయి నుంచే నేరుగా దిల్లీ వెళ్లే అవకాశముంది. మరోవైపు మాజీ ఎంపీ, భాజపా నేత జితేందర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ వెళ్లనున్నారు. గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా సంజయ్‌ను కొనసాగించాలని జితేందర్‌రెడ్డి వర్గం కోరుతోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను కలిసేందుకు ఈటల వెళుతుండటం ఆసక్తికరంగా మారింది.

## సింగరాయకొండలో ఉద్రిక్తత

ఒంగోలు ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.. తనపై నియోజకవర్గ వైసీపీ ఇంచార్జీ వరికూటి అశోక్ బాబు అనుచరుల దాడికి నిరసనగా సింగరాయకొండ వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ కార్యకర్త సాయివేణు నిరాహార దీక్షకు యత్నించారు.. ఇక్కడ దీక్షలు చేయటానికి వీలు లేదంటూ ఇంచార్జీ అశోక్ బాబు అనుచరులు అడ్డుకోవటంతో ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నిరసనను తెలిపే హక్కులు ఉన్నాయంటూ మాజీ ఇంచార్జ్ మాదాని వెంకయ్య వర్గీయులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.. దీంతో ఇరువర్గాలు తీవ్ర వాగ్వివాదానికి దిగటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. నిన్న టంగుటూరు జాతీయ రహదారిపై ఉన్న జునో బేకరీ వద్ద మాజీ ఇన్ ఛార్జ్ వెంకయ్య తన అనుచరులతో కలిసి టీ తాగేందుకు ఆగారు. అయితే అదే సమయంలో తన అనుచరులతో కలిసి అక్కడకు వచ్చిన కొండపి వైసీపీ ఇన్ ఛార్జ్ అశోక్ బాబు ఒక్కసారిగా వెంకయ్యపై దాడికి యత్నించారు. వెంకయ్యపై దాడిని ఆయన అనుచరులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వెంకయ్య వర్గానికి చెందిన సాయి వేణు అనే యువకుడిపై అశోక్ బాబు వర్గీయులు దాడి చేశారు. ఈ ఘటనలో సాయికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన సాయిని చికిత్స కోసం ఒంగోలు రిమ్స్ కి తరలించారు. తనకు న్యాయం చేయాలంటూ సింగరాయకొండలో నిరాహారదీక్ష చేసేందుకు ప్రయత్నించటంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది.. దీంతో నిరాహారదీక్ష ప్రదేశం వద్దకు భారీగా మాజీ ఇంచార్జ్ మాదాని వెంకయ్య వర్గీయులు చేరుకుంటు న్నారు.. పరిస్దితి ఉద్రిక్తంగా ఉండటంతో భారీగా మోహరించారు..

## పెన్షన్ ఇవ్వడంలేదని బైఠాయింపు

ఒంగోలు ప్రకాశం జిల్లా కొండేపి మండలం మిట్టపాలెం సచివాలయం వద్ద గ్రామస్తుల ఆందోళన చేపట్టారు. మూడు రోజులుగా పెన్షన్ ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ గ్రామ సచివాలయం ముందు భైఠాయించారు. దీంతో సచివాలయ అధికారులు తాళాలు వేసి వెళ్లిపోయారు. గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అడ్డుకున్నారని.. దీనికి ప్రతిగా ఆ గ్రామంలోని ప్రజలకు పెన్షన్ ఇవ్వకుండా వైసీపీ ఇంఛార్జి వరికూటి అశోక్ బాబు నిలిపి వేయాంచారని పెన్షన్ దారులు ఆరోపిస్తున్నారు. ప్రతీనెల సీఎం జగన్ వృద్దులకు ఒకటవ తేదీన ఇచ్చే పెన్షన్ ను ముడు రోజులు గడుస్తున్నా ఇవ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని.. పెన్షన్ నగదు కోసం అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

## బీజేపీ ప్రెసిడెంట్ రేసులో సత్య

నెల్లూరు, జూలై 3, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీకి కొత్త చీఫ్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత పలు రాష్ట్రాల్లో బీజేపీ సంస్థాగత మార్పులు చేయాలనుకుంటోందని ప్రచారం జరుగుతోంది. ఇలా మార్పులు చేయాలనుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ తెలంగాణ కూడా ఉన్నాయి. తెలంగాణ రాజకీయాల్లో ఈ అంశం ఇప్పటికే చర్చనీయాంశమమయింది. ఏపీలో కూడా అధ్యక్షుడి మార్పు అంశం హాట్ టాపిక్ గా మారుతోంది. ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా సోము వీర్రాజు ఉన్నారు. ఆయన పదవి కాలం ముగిసింది.

# పిఠాపురం నుంచి పవన్..?



రాజమండ్రి, జూలై 3, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాపు రాజకీయాలు కాక పుట్టిస్తున్నాయి. పవన్‌కి వరుస లేఖలతో పొలిటికల్ స్క్రీన్ పై హీట్ పెంచారు ముద్రగడ. నాలుగు రోజుల క్రితం కాకినాడలో మాట్లాడుతూ.. కులాన్ని వాడుకుని నాయకులూ ఎదుగుతున్నారు తప్ప కులం ఎదగడంలేదని కామెంట్ చేశారు జనసేనాని. ఆ వ్యాఖ్యలు ముద్రగడకు గట్టిగానే గుచ్చుకున్నాయట. కాపు ఉద్యమ కాడి నేను వదిలేస్తే? మీరు ఎత్తుకుని రిజర్వేషన్ ఫలాలు ఎందుకు అందించలేదని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. కాపు ఓటర్లే కేంద్రంగా ఆ వేడి అలా కొనసాగుతుండగానే?. ఇప్పుడు పవన్‌కళ్యాణ్ ఈసారి ఎక్కడి నుంచి పోటీ చేస్తారన్న చర్చ మొదలైంది. ఆ క్రమంలోనే ముందుకు వచ్చిన పేరు పిఠాపురం.ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద కాపు ఓటర్లు ఎక్కువగా ఉన్న అసెంబ్లీ నియోజకవర్గం పిఠాపురం. ఇక్కడి నుంచే ఈసారి పవన్ బరిలో ఉంటారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. దానికి తగ్గట్టుగానే అక్కడ గ్రౌండ్ వర్క్ కూడా జరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. 2009లో పీఆర్పీ ఇక్కడ నుంచి గెలవడం, గత ఎన్నికల్లో జనసేన నుంచి పోటీచేసింది నామమాత్రపు అభ్యర్థి అయినా ఓట్లు చెప్పుకోతగ్గ రీతిలో రావడంతో ఇది సేఫ్ అని లెక్కలు వేస్తున్నాయట పార్టీ వర్గాలు. ఇప్పటికే రెండుసార్లు అంతర్గతంగా సర్వే కూడా నిర్వహించినట్లు టాక్ ఉంది. పవన్ కళ్యాణ్ కూడా వారాహి యాత్రలో మాట్లాడుతూ? అవసరమైతే పిఠాపురంలో పార్టీ ఆఫీసు పెడతానని, ఇక్కడే ఉంటానని ప్రకటించారు. అందుకే ఈసారి తమ నాయకుడు పిఠాపురం నుంచే బరిలో దిగుతారని అంచనాకు వస్తున్నారు కార్యకర్తలు. యాత్రలో ఏ నియోజకవర్గానికి ఇవ్వనంత ఎక్కువ సమయం ఇక్కడ కేటాయించారు పవన్. ఇవన్నీ చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో పవన్ పిఠాపురం బరిలో ఉండే అవకాశం గట్టిగానే ఉందని అంచనా వేస్తున్నాయి రాజకీయ వర్గాలు. దీన్నే తనకు అనుకూలంగా మల్చుకోవాలనుకుంటున్నారట ముద్రగడ. పవన్‌కు గట్టి కౌంటర్స్ వేయడం, లేఖాస్త్రాలు సంధిస్తూ కాలు దువ్వడం ద్వారా.. అధికార పార్టీని ఆకట్టుకోవాలనుకుంటున్నారట. జన సేనాని నిజంగానే పిఠాపురం బరిలో దిగితే ఆయనకు దీటైన ప్రత్యర్థిగా తానే కనిపించాలని, అప్పుడు వైసీపీ పిలిచి టిక్కెట్ ఇస్తుందని అనుకుంటున్నారట ముద్రగడ.తుని రైలు దహనం కేసు కొట్టేయడంతో పొలిటికల్ రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు పద్మనాభం. సొంత నియోజకవర్గం ప్రత్తిపాడు నుంచి పోటీ చేసేది లేదని గతంలోనే శపథం చేసి ఉన్నందున ఈసారి పిఠాపురం వైపు చూస్తున్నారాయన. అక్కడ అధికార పార్టీ తరపున పోటీ చేసేందుకు ఎంపీ వంగా గీత సన్నాహాలు చేసుకుంటున్నారు. ఆమెకు ప్రత్యామ్నాయంగా? పవన్ మీద దీటైన అభ్యర్థిగా తానే కనిపించాలనుకుంటున్నారట ముద్రగడ. వారాహి యాత్రలో ఉన్న పవన్‌ను టార్గెట్ చేస్తే తన సత్తా ఏంటో కూడా వైసీపీకి తెలుస్తుందని అనుకుంటున్నారట కాపు ఉద్యమ నేత. అంటే? ఒకే దెబ్బకు రెండు పిట్టల ఫార్ములాను అమలు చేస్తూ?. ఒకవైపు పవన్‌ను టార్గెట్ చేయడం, అదే సమయంలో వైసీపీ నాయకత్వానికి తానే దీటైన అభ్యర్థిగా కనిపించి వాళ్ళకై వాళ్ళే పిలిచి సీటిచ్చేలా చేసుకోవాలనుకుంటున్నారట ముద్రగడ. అందుకు తగ్గట్టుగానే బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్లే చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి రాజకీయ వర్గాలు. మొత్తానికి పవన్ చేస్తున్న ఇన్ డైరెక్ట్ స్పీచ్‌కు డైరెక్ట్ అటాక్ ఇచ్చి ఉనికి కాపాడుకోవాలనుకుంటున్నారట పద్మనాభం. ఈసారి ఎన్నికల్లో మనం తలపడదాం?ఎవరి సత్తా ఏంటో తేల్చేసుకుందామని కౌంటర్ ఇచ్చేశారు. మరి ఈక్వేషన్స్ ఏ మేరకు వర్క్ అవుట్ అవుతాయో? ఎవరెవరు ఎక్కడి నుంచి బరిలో ఉంటారో చూడాలి. ఒకవేళ ఇద్దరూ పిఠాపురంలో తలపడితే మాత్రం పోరు యమ రంజుగా ఉంటుందనడంలో సందేహం లేదంటున్నారు పరిశీలకులు.

# వైభవంగా గిరి ప్రదక్షిణ

ఇంద్రకీలాద్రి సోమవారం పౌర్ణమి సందర్భముగా ఉదయం లోకకళ్యాణార్థం, భక్త జనశ్రేయస్సు, ధర్మప్రచారం నిమిత్తం వేదపండితుల మంత్రోచ్చరణలు, అమ్మవారి నామ స్మరణలు, మంగళ వాయిద్యముల నడుమ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం(ఘాట్ రోడ్ ఎంట్రన్స్ వద్ద) వద్ద శ్రీ స్వామి, అమ్మవార్లకు ఆలయ వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తముగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఆలయ అధికారులు కొబ్బరి కాయ కొట్టి కార్యక్రమంను ప్రారంభించారు. గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ కామధేను అమ్మవారి ఆలయము, కుమ్మరిపాలెం సెంటర్, నాలుగు స్థంబాల సెంటర్, సితార, కబేలా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి, ఘాట్ రోడ్ మీదుగా డప్పులు, బేతాల నృత్యములు తదితర సాంస్కృతిక కార్యక్రమముల నడుమ తిరిగి ఆలయమునకు చేరుకున్నారు. గిరిప్రదక్షిణ మార్గము నందు భక్తులు ప్రచార రథము లో కొలువై ఉన్న శ్రీ అమ్మవారు, స్వామి వార్లకు భక్తిశ్రద్దలతో పూలు, పండ్లు, కొబ్బరికాయ లు సమర్పించి, పూజలు చేసి, అమ్మవారిని, స్వామి వారిని ప్రార్థించి, అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. అమ్మవారి శిఖరం చుట్టూ పౌర్ణమి రోజున నిర్వహించే గిరి ప్రదక్షిణ చేస్తే భక్తుల కోరికలు త్వరగా తీరుతాయని ప్రతీతి. అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ గారు మాట్లాడుతూ పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణ ప్రారంభించినప్పటి నుండి ఈరోజు 6 వ సారి గిరిప్రదక్షిణ అని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సంక్షేమం కొరకు పౌర్ణమి సందర్భంగా ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరిగినదని, గిరి ప్రదక్షిణలో పాల్గొనడం అందరికీ సంతోషంగా ఉన్నదని తెలిపారు. రాబోవు గిరి ప్రదక్షిణల యందు భక్తులు మరింతగా పాల్గొని శ్రీ అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ ఈరోజు ఆషాడ పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి భక్తులు గిరిప్రదక్షిణ యందు పాల్గొనటం జరిగినదని, ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ప్రారంభించినప్పటి 6 వ సారి ఈరోజు నిర్వహించడం జరిగినదని, గిరి ప్రదక్షిణ కార్యక్రమం నందు భక్తులు ప్రతి నెల విశేషంగా పాల్గొంటున్నారని అన్నారు. రాబోవు గిరి ప్రదక్షిణల యందు భక్తులు మరింతగా పాల్గొని శ్రీ అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కోరారు.

# హైటెక్ టూల్స్‌తో కాపీయింగ్ పట్టుకున్నారంటే.

### ఏఐతో పట్టుకున్న అధికారులు

విజయవాడ, జూలై 3, పరీక్షల్లో మోసాలను అడ్డుకునేందుకు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త విధానంపై చర్చ జరుగుతోంది. తాజాగా జరిగిన విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (వీడీవో) నియామక పరీక్షల్లో మోసాలకు పాల్పడిన దాదాపు 200 మందిని స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఈ కొత్త టెక్నిక్ సాయంతోనే పట్టుకుంది. రాష్ట్రంలో మోసాలకు పాల్పడే డమ్మీ అభ్యర్థులను పట్టుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయాన్ని అధికారులు తీసుకుంటున్నారురాష్ట్రంలో మొత్తంగా మోసాలకు పాల్పడిన దాదాపు 200 మందిని పట్టుకున్నట్లు యూపీఎస్‌టీఎఫ్ తాజాగా వెల్లడించింది. మొదట ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పరీక్షల్లో 'ఫోటో మిక్సింగ్'ను గుర్తించామని, ఫలితంగా అభ్యర్థులకు బదులుగా వచ్చిన ఫేక్ క్యాండేట్లు పట్టుబడ్డారని పోలీసు అధికారులు చెప్పారు. సాధారణంగా అడ్మిట్ కార్డులోని అభ్యర్థుల ఫోటోలను ట్యాంపరింగ్ చేసి ఫేక్ అభ్యర్థులు పరీక్షల్లో కూర్చుంటారు. ఫోటోషాప్ సాఫ్ట్‌వేర్‌లోని అధునాత వెర్షన్‌ను ఉపయోగించి ఆ అడ్మిట్ కార్డులో డమ్మీ అభ్యర్థులు మార్పులు చేస్తుంటారు. దీన్నే 'ఫేస్ మిక్సింగ్'అని అంటారు. అయితే, ఇలాంటి ఫేక్ అభ్యర్థులను గుర్తుపట్టడం ఇన్విజిలేటర్లకు చాలా కష్టం అవుతుంది. ప్రస్తుతం ఎలా కనిపెట్టారు? పరీక్షల్లో డమ్మీ అభ్యర్థులు కూర్చొని, మోసాలకు పాల్పడుతున్నారని తెలుసుకున్న యూపీఎస్‌టీఎఫ్ ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం తీసుకుంది. ఫేస్ మిక్సింగ్ అభ్యర్థులను గుర్తుపట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించిన తొలి పరీక్ష ''విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్'' నియామక పరీక్షేనని యూపీఎస్ఎస్ఎస్సీ తెలిపింది. అభ్యర్థుల ఫోటోను ఫేక్ అభ్యర్థుల ఫోటోతో 'ఫేక్ మిక్సింగ్' చేసి, ఆ డమ్మీ అభ్యర్థులు పరీక్షల్లో కూర్చుంటే 'ఫేక్ రికగ్నిషిన్', 'రెటీనా'ల సాయంతో గుర్తుపట్టేందుకు ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించారు. ప్రస్తుతం పరీక్షలు నిర్వహించిన సంస్థ ముందుగానే ఆధార్ కార్డు వివరాలను సేకరించింది. దీంతో ముందుగానే అభ్యర్థుల ఫోటో సహా ఇతర వివరాల సమాచారం వీరి దగ్గర ఉంది. పరీక్షల సమయంలో ఈ డేటా ఎస్‌టీఎఫ్ చేతికి ఇస్తున్నారు. దీంతో అడ్మిట్‌కార్డులోని ఫోటోలను, తమ డేటాబేస్‌లోని ఫోటోలతో సరిపోలుస్తున్నారు. పరీక్ష నిర్వహిస్తున్నపుడే 'లైవ్ చెకింగ్' నిర్వహిస్తుండటంతో డేటా ట్రాన్స్‌ఫర్ కూడా సకాలంలో జరగడం చాలా ముఖ్యమని, అప్పుడే డమ్మీ అభ్యర్థులను స్పాట్‌లోనే పట్టుకోవచ్చుని ఎస్‌టీఎఫ్ చెబుతోంది. ''ఈ సారి పరీక్ష మొదలైన గంటలోనే విద్యార్థుల ఫోటోల డేటాబేస్ మాకు అందింది. వెంటనే మేం పరిశీలనలు మొదలుపెట్టాం.'' అని ఎస్‌టీఎఫ్ తెలిపింది. ఒకసారి డమ్మీ అభ్యర్థులను గుర్తించిన వెంటనే, వీటిని మొదట ఎస్‌టీఎఫ్ ప్రశ్నించింది. ఆ తర్వాత స్థానిక పోలీసులకు అప్పగించారు. ఆ తర్వాత నిందితుల మొబైల్ ఫోన్ల నుంచి మరిన్ని వివరాలు సేకరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పెద్ద సంఖ్యలో డమ్మీ అభ్యర్థులను పట్టుకోవడం ఇదే తొలిసారని ఎస్‌టీఎఫ్ వర్గాలు బీబీసీకి వెల్లడించాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో నిఘా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పక్కాగా డమ్మీ అభ్యర్థులపై నిఘా పెట్టొచ్చని యూపీఎస్‌టీఎఫ్ చెబుతోంది. ప్రస్తుతం చాలా పరీక్షలు ఆన్‌లైన్‌లో జరుగుతున్నాయి. ఇక్కడ అభ్యర్థులు అవకతవకలకు పాల్పడే అవకాశం కూడా పెరుగుతోంది. కాబట్టి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సదరు అభ్యర్థి ఇంటర్నెట్ ఉపయోగించాడా? అతడి స్క్రీన్‌ను వేరొకరికి షేర్ చేశాడా? లాంటి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం రాష్ట్రంలో మోసాలను అడ్డుకునేందుకు మూడంచెల వ్యస్థను యూపీఎస్‌టీఎఫ్ అనుసరిస్తోంది. దీని కోసం మొదటగా పోలీసులతో కలిసి సంస్థ పనిచేస్తోంది. రాష్ట్రంలోని భిన్న బోర్డులు, కమిషన్లు కూడా ఇదే విధానాన్ని అనుసరించేలా చూస్తోంది. మరోవైపు పేపర్ లీక్‌లను అడ్డుకోవడంలో విఫలం అవుతున్న సంస్థలపైనా ఎస్‌టీఎఫ్ చర్యలు తీసుకుంటోంది. ఈ విషయంలో ప్రమేయమున్న ప్రభుత్వ అధికారులు, సిబ్బందిపైనా ఎస్‌టీఎఫ్ దర్యాప్తు చేపడుతోంది. ''ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కాపీయింగ్ జరిగే అవకాశం ఎక్కువ. అలాంటి ప్రాంతాల్లో భద్రత, పర్యవేక్షణ కూడా తక్కువగా ఉంటాయి. ఈ ప్రాంతాలు జిల్లా ప్రధాన కార్యాలయానికి దూరంగా ఉంటాయి.'' అని ఎస్‌టీఎఫ్ అధికారులు చెప్పారు. ''అలాంటి సెంటర్లనే కాపీయింగ్ మాస్టర్లు లక్ష్యంగా చేసుకుంటారు. దీని కోసం కొన్ని ముఠాలతో వారు కుమ్మక్కవుతుంటారు. పరీక్షల్లో సమాధానాల కోసం చాట్‌జీపీటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ల సాయం కూడా తీసుకుంటారు.'' అని అధికారులు వివరించారు. మరోవైపు తాజా మోసాల్లో పరీక్షల నిర్వహకులపైనా ఎస్‌టీఎఫ్ చర్యలు తీసుకుంది. మొత్తంగా ఆరుగురు నిర్వహకులను ప్రస్తుతం జైలుకు తరలించారు. ఈ మోసాలకు కేంద్రమైన స్కూళ్లను కూడా బ్లాక్‌లిస్టులో పెట్టారు. మొదట్లో కేవలం డమ్మీ అభ్యర్థులను మాత్రమే పట్టుకునేవారు. ప్రస్తుతం వారితోపాటు వారి వెనుక ఉన్న ముఠాలను కూడా పట్టుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం డమ్మీ అభ్యర్థులు, మాఫియా గ్యాంగ్‌లకు సంబంధించి ఒక డేటా బేస్‌ను యూపీఎస్‌టీఎఫ్ సిద్ధం చేస్తోంది. దీంతో వీరి చర్యలపై పరీక్షల ముందు నిఘా పెడుతున్నారు. ఉత్తర్ ప్రదేశ్‌లో కొత్త చట్టం.. ప్రస్తుతం రాష్ట్రంలో కాపీయింగ్‌ను అడ్డుకునేందుకు ఉత్తర్ ప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొని వస్తోంది. రాష్ట్రంలో భిన్న ప్రాంతాల్లో చోటుచేసుకున్న పరీక్షల్లో మోసాలను పరిశీలించిన అనంతరం ఈ చట్టం ముసాయిదాను రూపొందించారు. తరచూ మోసాలకు సంబంధించి వస్తున్న వార్తలు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయని, దీని వల్ల మంచి అభ్యర్థులు నష్టపోతున్నారని స్టేట్ లా కమిషన్ తాజాగా వ్యాఖ్యలు చేసింది. తాజా ముసాయిదాలో పరీక్షల్లో మోసం చేస్తూ పట్టుబడితే గరిష్ఠంగా 14 ఏళ్ల వరకూ జైలుశిక్షతోపాటు రూ.25 లక్షల వరకూ జరిమానా విధించేలా నిబంధనలు ఉన్నాయి.

# వైసీపీలో బయటకొస్తున్న అసంతృప్త ఎమ్మెల్యేలు

ఒంగోలు, జూలై 3, ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వైసీపీలో రాజకీయ సమీకరణాలు మారిపోతున్నాయి. వైసీపీలోని అసంతృప్త ఎమ్మెల్యేలు ఒక్కొక్కరిగా బయటపడుతున్నారు. పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ వైసీపీ అధిష్టానానికి తలనొప్పిగా మారుతున్నారు. వీరి కోవలోకి దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ చేరారు. గత కొంతకాలంగా వేణుగోపాల్ నియోజకవర్గంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో నెలకొన్న ఆధిపత్యపోరుతో కొన్నాళ్లు పార్టీలో సైలెంట్ అయ్యారు. అయితే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన తిరుగుబాటును తట్టుకోలేకపోతున్నారు.మరోవైపు సీఎం వైఎస్ జగన్ ప్రతీ సమీక్షలో ఎమ్మెల్యేల గ్రాఫ్ పెంచుకోవాలని పదేపదే హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాలు వేణుగోపాల్‌కు చిర్రెత్తుకొచ్చాయి. దర్శి నియోజకవర్గానికి ఏదో సేవ చేయాలని తాను ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందితే రాజకీయ ఆధిపత్యపోరు తనకు ఇబ్బందికరంగా మారిందని చెబుతున్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకయమ్మ ద్వారా శివప్రసాదరెడ్డి తనకు సహాయ నిరాకరణ చేస్తున్నారని పలుమార్లు వాపోయిన సంగతి తెలిసిందే. మరోవైపు నవరత్నాల పథకాల అమలుకు సంబంధించి సీఎం వైఎస్ జగన్ నిత్యం బటన్ నొక్కితే ఆయన గ్రాఫ్ పెరుగుతుందే కానీ తమ గ్రాఫ్ ఎక్కడ పెరుగుతుందంటూ బరస్ట్ అయ్యారు. సీసీ రోడ్లు వేస్తే, మంచి నీళ్లు ఇస్తే ప్రజల్లో గ్రాఫ్ పెరుగుతుంది కానీ నేరుగా సీఎం జగన్ బటన్ నొక్కితే తమకు ఎక్కడ గ్రాఫ్ పెరుగుతుందంటూ అసహనం వ్యక్తం చేశారు. నెలల వ్యవధిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇలా ఎమ్మెల్యే వేణుగోపాల్ అసంతృప్తి వ్యక్తం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రకాశం జిల్లా వైసీపీ ప్లీనరీలో పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ గత కొంతకాలంగా పార్టీ అధిష్టానంపై అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ నేపథ్యంలో తన అసహనాన్ని ఏదో ఒక వేదికపై బయటపెడుతూనే ఉన్నారు. అయితే ఇటీవలే మరోసారి తన మనసులోని అసంతృప్తిని బయటపెట్టారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులకు సీఎం జగన్ బటన్ నొక్కి నేరుగా డబ్బులు జమచేయడం వల్ల ఎమ్మెల్యేల గ్రాఫ్ పెరడగడం లేదంటూ అక్కసు వెళ్లగక్కారు. అంతేకాదు వైసీపీ కార్యకర్తలు అప్పులపాలయ్యారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిది, పార్టీదేనని చెప్పారు. దర్శి నియోజకవర్గంలో పనులన్నీ వైసీపీ కార్యకర్తలకే అప్పగించానని, అయితే సకాలంలో ప్రభుత్వం బిల్లులు విడుదల చేయదపోవడంతో వారంతా అప్పులపాలయ్యారని ఆరోపించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ చెబుతున్నారు. దర్శి నియోజకవర్గంలో పనులు చేసిన కార్యకర్తలకు రూ.100 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయంటున్నారు. ప్రభుత్వం నుంచి కార్యకర్తలకు రావాల్సిన పేరుకుపోయిన బిల్లులు మంజూరు చేయాలని మద్దిశెట్టి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. కార్యకర్తల్లో బయటకి కనిపిస్తున్న ఆనందం.. వారి జీవితాల్లో లేదని తెలిపారు. గడప గడపకు



మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తమను నిలదీస్తున్నారని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.బటన్ నొక్కడం మాత్రమే కాదని శాశ్వత ప్రాతిపదికన పనులు జరగడం లేదని వేణుగోపాల్ విమర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రోడ్లు ఎప్పుడు వేస్తారు?. నీళ్లు ఎప్పుడు ఇస్తారు అంటూ ప్రజలు తమను నిలదీస్తున్నారని చెప్పారు. గడప లోపల బాగుంది గానీ.. గడప బయట మాత్రం పరిస్థితి ఏం బాగోలేదని తెలిపారు. నవరత్నాల పేరుతో సీఎం జగన్ బటన్ నొక్కడం వల్ల ఆయనకే నేరుగా క్రెడిట్ వెళ్తోంది గానీ ఎమ్మెల్యేలకు ఎక్కడ వస్తుందని ప్రశ్నించారు గ్రామాల్లో ఎమ్మెల్యేల గ్రాఫ్ పెరగాలంటే నాలుగు సీసీ రోడ్లు వేయాలని.. చేసిన పనులకు బిల్లులు ఇప్పించాలని.. లేకుంటే ఎమ్మెల్యేల పరిస్థితి ఇంతే అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు తాను లేవనెత్తిన అంశాలను పార్టీ పెద్దలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వేణుగోపాల్ కోరారు.దర్శి వైసీపీలో మొదటి నుంచి ఆధిపత్య పోరు నడుస్తోంది. ఎమ్మెల్యే వేణుగోపాల్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మధ్య నిత్యం ఆధిపత్య పోరు నడుస్తూనే ఉంది. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి తల్లి జెడ్పీ చైర్‌పర్సన్ కావడంతో పాలనాపరమైన వ్యవహారంలో ఇరువురి మధ్య అంతర్గత పోరు పెరిగింది. అయితే వచ్చే ఎన్నికల్లో టికెట్ తనదే అంటే తనదేనని ఇరువురు ప్రచారం చేసుకుంటూ పోతున్నారు. అటు వేణుగోపాల్ ఇటు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి రెండు వర్గాలుగా విడిపోయి తమ బలాన్ని పెంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారు.ఇదే తరుణంలో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. అంతేకాదు ఎమ్మెల్యే వేణుగోపాల్‌కు శివప్రసాద్ రెడ్డి తల్లి జెడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ సహాయనిరాకరణ చేస్తోందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. మరోవైపు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సైతం ఈ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు. శివప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్‌ల మధ్య ఆధిపత్యపోరు తగ్గకపోతే ఖచ్చితంగా తమ కుటుంబానికే టికెట్ ఇస్తుందనే నమ్మకంతో శిద్దా రాఘరావు ఆశిస్తున్నా

# యాలకులతో చక్కటి ప్రయోజనాలు

సుగంధద్రవ్యాల్లో యాలకులదే ప్రథమ స్థానం. బతుకమ్మ, దసరా ఉత్సవాలు మొదలయ్యాయి. అమ్మకు నైవేద్యంగా తయారుచేసే తీపి పదార్థాలలో తప్పనిసరిగా యాలకులను వేస్తూంటాం. వీటిలో ఉన్న ప్రయోజనాలు తెలుసుకుంటే అస్సలు వదిలిపెట్టం. యాలకుల్లో చాలా రకాలున్నాయి. జింగీబెరాసెయ్ జాతి మొక్కల నుంచీ లభిస్తాయి యాలకులు. ఇండియాతోపాటూ భూటాన్, నేపాల్, ఇండొనేసియాలో కూడా లభిస్తాయి. సుగంధ ద్రవ్యాల్లో రాణిగా చెప్పుకున్నే యాలకులు ప్రపంచంలో ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో మూడోవి. కుంకుమపువ్వు, వెనీలా మాత్రమే యాలకుల



కంటే ఖరీదైనవి. యాలకుల్లో ప్రధానంగా గ్రీన్, బ్లాక్ అనే రెండు రకాలుంటాయి. ఎక్కువగా వాడే గ్రీన్ యాలకులు. ఇండియా, మలేసియాలో అధికంగా పండుతాయి. యాలకులు జీర?వ్యవస్థను మెరుగుపరచడమే కాదు. కాన్సర్ లాంటి వ్యాధుల్ని కూడా అడ్డుకోగలవు. డిప్రెషన్ నుంచీ బయటపడాలంటే ఏ యాలకుల టీయో, పాలో తాగితే సరి.జీర?క్రియను మెరుగుపరుస్తాయి : యాలకుల్లో మెటబాలిజంను మెరుగుపరిచే గుణాలున్నాయి. ఇవి జీర?క్రియ చక్కగా జరిగేలా చేస్తాయి. అలాగే కడుపులో మంట, నొప్పి వంటి వాటిని పోగొడతాయి. పొట్టలో విడుదలయ్యే బైల్ యాసిడ్‌ను యాలకులు క్రమబద్ధీకరిస్తాయి.డిప్రెషన్‌కి సరైన మందు : ప్రతి రోజూ యాలకుల టీ తాగితే. చక్కటి ఫలితాలు కనిపిస్తాయి. కుంగుబాటు ధోరణిని పోగొడుతాయి.ఆస్తమాకి విరుగుడు : కఫం, దగ్గు, ఊపిరాడకపోవడం, రొమ్ము దగ్గర ఏదో పట్టేసినట్లు ఉండటం వంటి సమస్యలతో బాధపడేవారు యాలకుల్ని క్రమంతప్పకుండా వాడాలి. ఇవి రక్త ప్రసరణను తేలిక చేసి ఊపిరితిత్తులకు మేలు చేస్తాయి. కఫాన్ని కూడా తగ్గిస్తాయి. గ్రీన్ యాలకుల్ని ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యల్ని నయం చేయడానికి వాడతారు.బీపీని తగ్గిస్తాయి : బీపీని తగ్గించేందుకు యాలకులు బాగా పనిచేస్తాయి. మనం వాడే సూప్స్, బేకింగ్ ఐటెమ్స్‌లో యాలకుల పొడి అందుకే వేస్తుంటారు. యాలకులు రక్తపోటును ఎక్కువా, తక్కువా కాకుండా చేస్తాయి.కాన్సర్ రాకుండా : కాన్సర్‌ను సహజ సిద్ధంగా తగ్గించే గుణాలు యాలకులకు ఉన్నాయి. కాన్సర్‌ను అడ్డుకోవడం, అది వస్తే, త్వరగా పెరగకుండా చెయ్యగలగడం, ఒక్కోసారి కాన్సర్‌ను తగ్గించే లక్షణాలు కూడా యాలకులకు ఉన్నాయని పరిశోధనల్లో తేలింది.టెన్షన్‌ను పోగొట్టుతుంది : యాలకుల రుచి, సువాసన మనలో టెన్షన్, హార్ట్ ఫెయిల్యూర్, ఉద్రేకతలను తగ్గిస్తాయి. అందువల్ల ఒత్తిడిలో ఉన్నవారు టీ లేదా పాలలో యాలకుల పొడి వేసుకొని తాగితే మంచిది. యాలకుల గింజలు తిన్నా మంచిదే.గుండెను కాపాడతాయి : యాలకుల్లోని యాంటీఆక్సిడెంట్ గుణాలు గుండెకు మేలు చేస్తాయి. వీటిలోని ఫైబర్, ఇతర పోషకాలు. కొలెస్ట్రాల్ లెవెల్‌ను తగ్గిస్తాయి. గుండెకు చక్కగా రక్తం సరఫరా అయ్యేలా చేస్తాయి.

# పని వేళల్లో వ్యాయామం


మహిళలకు ఉద్యోగ విధులతో పాటు ఇంటిపనులూ తప్పవు. ఇలా విపరీతంగా కష్టపడుతూ తమ ఆరోగ్యాన్ని గాలికొదిలేవారే ఎక్కువ మంది ఉంటారు. ఇంటి దగ్గర వ్యాయామానికి అస్సలు టైం ఉండదంటారు. మరి ఆఫీసులో పనే సరిపోతుంది. అందరూ చెప్పే మాటే ఇది. ఆరోగ్యం ఉంటేనే అన్నీ ఉన్నట్లు కదా. ఉద్యోగులు కొంచెం తమకోసం సమయాన్ని వెచ్చిస్తే చాలంటున్నారు. ఆఫీసులో ఎక్కువ సమయం కూర్చుని పనిచేయాల్సి ఉంటుంది. అందువల్ల త్వరగా అలిసిపోవడం, ఒబేసిటీకి దగ్గర అవడం జరుగుతుంటుంది. ఇలా కాకుండా తేలికపాటి వర్కవుట్లు చేయడం వల్ల అలసట, ఒంటి నొప్పుల నుంచి బయటపడవచ్చని చెబుతున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. అవేంటో చూద్దాం.స్టెచ్ హిప్స్, గ్లుటెస్ : కుర్చీలో ముందుకూ, వెనక్కీ వాలినట్టుగా కాకుండా వీపు భాగం నిటారుగా ఉండేలా కూర్చోవాలి. భుజాలు, ఛాతి భాగానికి విశ్రాంతి లభించేలా చూసుకోవాలి. ఇప్పుడు ఎడమ మోకాలిని ముందుకు తీసుకువచ్చి, చేతుల్ని మోకాలి మీద లేదా



వెనక వైపు ఉంచాలి. నెమ్మదిగా మోకాలును ఛాతివైపు తీసుకు వచ్చి, ఏడు సెకన్ల పాటు అలానే కూర్చోవాలి. తరువాత మునుపటి పొజిషన్‌కు రావాలి. ఇదే వ్యాయామాన్ని కుడి మోకాలుతో కూడా మూడుసార్లు చేయాలి.షోల్డర్ స్ట్రెచింగ్ : ఎడమ భుజాన్ని కుడిచేతి సాయంతో ఛాతి వైపు స్ట్రెచ్ చేయాలి. కుడి చేతిని 'ప్లస్'గుర్తులా ఉంచాలి. ఇలాచేస్తే భుజానికి, ముంజేతికి వ్యాయామం లభిస్తుంది. మోచేతిని ఛాతి వైపు తీసుకురావడం వల్ల భుజాలు స్ట్రెచ్ అవుతాయి. ఇదే విధంగా కుడి భుజంతో కూడా చేయాలి.వెన్నెముక స్ట్రెచింగ్ : ఈ ఎక్సర్‌సైజ్‌తో వెన్నునొప్పి మాయమవుతుంది. ఎడమ భుజం మీద కుడి చేయి, కుడిభుజం మీద ఎడమ చేయి ఉంచితే, క్రాస్ ఆకారం వస్తుంది. ఇప్పుడు తలను ఎడమ భుజం వైపు తిప్పాలి. తరువాత ఇలానే కుడిభుజం వైపు తిప్పాలి. ఇలా చేయడం వల్ల వెన్నెముక మీద ఒత్తిడి తగ్గుతుంది.గట్టిగా శ్వాస తీసుకోవాలి: కుర్చీలో వెనక్కి వాలి కూర్చోవాలి. శ్వాస గట్టిగా తీసుకొని రెండు చేతుల్ని తల మీదుగా సీలింగ్ వైపు పైకి ఎత్తి ఏడు సెకన్ల పాటు ఉంచాలి. ఇలా చేస్తున్నప్పుడు వీపు భాగం ముందుకు రాకుండా చూసుకోవాలి.పాదాలను అందుకోవాలి: కుర్చీలో ముందుకు జరిగి కూర్చోవాలి. వెన్నెముక నిటారుగా ఉండాలి. కాళ్లను నేలకు ఆనించి, కొంచెం ఎడంగా పెట్టాలి. అప్పుడు మోకాళ్లు 90 డిగ్రీలో ఉండాలి. నడుము భాగం మోకాళ్ల కన్నా దిగువగా ఉండేలా కూర్చోకూడదు. ఇప్పుడు నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ వదలాలి. తర్వాత ముందుకు వంగి, చేతులతో పాదాలను ముట్టుకోవాలి. తిరిగి నెమ్మదిగా యథాస్థానానికి రావాలి. ఇలా మూడు సార్లు చేస్తే రిలీఫ్‌గా ఫీలవుతారు.

# చేతులనూ పట్టించుకుందాం..

మనం ముఖానికిచ్చే ప్రాధాన్యత చేతులకివ్వం. ఎదుటివారి చూపులు మన ముఖంతోపాటు ఎక్కువగా కదిలే వీలుండే చేతుల మీదకే తరచుగా మళ్లుతుంటాయి. కాబట్టి చేతుల అందం, ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఉండాలి. ఇందుకోసం చేతులకు ప్యాక్స్ అప్లై చేస్తూ ఉండాలి. ఇంట్లో తయారుచేసుకునే వీలుండే 'హ్యాండ్ ప్యాక్స్' చేతులకు అప్లై చేయండి.ఎగ్ క్రీమ్ ప్యాక్: గిన్నెలో ఒక గుడ్డు తెల్ల సొన తీసుకుని రెండు టీస్పూన్ల బార్లీ పొడి, రెండు టీస్పూన్ల గ్లిజరిన్ కలపాలి. దీనికి రెండున్నర టీస్పూన్ల తేనెను కూడా చేర్చి రోజ్ వాటర్ కలుపుతూ చిక్కటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని చేతులకు అప్లై చేసి ఆరాక గోరు వెచ్చని నీళ్లతో కడిగేసుకోవాలి. ఇలా వారానికోసారి చేస్తే చేతులు మ ృదువుగా తయారవుతాయి.గ్లిజరిన్ ప్యాక్: ఒక టీస్పూన్ గ్లిజరిన్‌కు అర టీస్పూను నిమ్మరసం చేర్చి బాగా కలిపి చేతులకు అప్లై చేయాలి. పూర్తిగా



ఆరాక కడిగేసుకోవాలి. ఇలా రోజూ క్రమం తప్పక చేస్తే రోజువారీ పనులతో గరుకుగా తయారైన చేతులు నుతి మెత్తగా తయారవుతాయి.ఒట్ మీల్ ప్యాక్: గుడ్డును బాగా బీట్ చేసి రెండు టేబుల్ స్పూన్ల ఓట్ మీల్, ఒక టీబుల్ స్పూను తేనె కలిపి చిక్కటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని చేతులకు రాసుకొని వేళ్లతో మసాజ్ చేసి ఆరాక కడిగేసుకుంటే మ ృత కణాలు తొలిగి చేతులు మెరుపును సంతరించుకుంటాయి.బాదం, పాలతో ప్యాక్బాదం పప్పును మెత్తగా నలగ్గొట్టి పాలలో కలిపి మరిగించాలి. తర్వాత గుడ్డులోని పచ్చసొన పాలలో వేసి కలపాలి. మంట తీసి పూర్తిగా చల్లారాక అర టీస్పూను బాదం నూనె చేర్చి పేస్ట్‌లా తయారయ్యాక చేతులకు పూయాలి. ఆరాక గోరువెచ్చని నీటితో కడిగేసుకోవాలి. లేదంటే రాత్రి పడుకునేముందు చేతులకు ఈ పేస్ట్ అప్లై చేసి తెల్లారాక కడిగేసుకోవచ్చు. ఇలా క్రమం తప్పక చేస్తే చేతుల మీద ఏర్పడే ముడతలు తొలగిపోతాయి.క్యారెట్ ప్యాక్: ఒక టీస్పూన్ క్యారెట్ జ్యూస్‌కు రెండు టీ స్పూన్ల తేనె కలిపి ఈ మిశ్రమంతో చేతులు మసాజ్ చేయాలి. తర్వాత క్యారెట్ గుజ్జును చేతులకు అప్లై చేసి ఆరాక కడిగేసుకోవాలి. ఇలా రోజు విడిచి రోజు చేస్తే ఎండ వల్ల నల్లబారిన చేతులు తెల్లబడతాయి.ముల్తాని మట్టి ప్యాక్: 4 టీ స్పూన్ల ముల్తాని మట్టికి ఒక గుడ్డు, అర టీస్పూను గంధం నూనె, పావు టీస్పూను పసుపు, పావు టీస్పూను గ్లిజరిన్ చేర్చి పేస్ట్‌లా తయారుచేయాలి. దీన్ని చేతులకు పట్టించి ఆరాక కడిగేసుకోవాలి. ఈ ప్యాక్‌తో వదులుగా తయారైన చేతుల చర్మం బిగుతుగా మారుతుంది.

# ఈ చిన్న మార్పులతో గుండె పోటు వచ్చే అవకాశం ఉండదు




ఈ రోజు ప్రపంచ హ ృదయ దినోత్సవం. ఇది మన శరీరంలోని మిగిలిన భాగాల కంటే కొద్దిగా భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే ఇతర శారీరక అవయవాలు మన శారీరక ఆరోగ్యానికి చాలా అవసరం అయితే, గుండె మన మానసిక ఆరోగ్యానికి కూడా చాలా అవసరం. ప్రతి సంవత్సరం గుండె జబ్బులు పెరుగుతున్నాయి. అందులోనూ అభివ ృద్ధి చెందిన దేశాలలో ఈ సమస్య చాలా సాధారణం. గుండెకు సంబంధించిన సమస్యలు ఎక్కువ కావడానికి మన జీవన విధానం ముఖ్యమైన కారణమని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.దీని గురించి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల గుండెపోటు మరియు ఇతర హ ృదయ సంబంధ వ్యాధులను నివారించవచ్చు. ఈ



విషయంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి, తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ ప్రపంచ హ ృదయ దినోత్సవం జరుపుకుంటారు. మీరు మీ జీవనశైలిలో కొద్దిగా మార్పులు చేసుకుంటే, మీ చిన్న గుండెను జీవిత కాలం ఆరోగ్యంగా కాపాడుకోవచ్చు. అందుకు మీరు ఏమి చేయాలి అన్న విషయం ఇక్కడ ఉంది చూడండి.గుండెపోటుకు ప్రధాన కారణం మానసిక ఒత్తిడి. ఒక వ్యక్తి అధిక మానసిక ఒత్తిడికి గురైనప్పుడు, ఆ వ్యక్తికి గుండెపోటు వస్తుందని మీరు గమనించి ఉండవచ్చు. కాబట్టి అతిగా ఆందోళన చెందకుండా సంతోషమైనా లేదా విచారకరమైన మానసిక స్థితి కానీ ఎక్కువ ఉద్వేగానికి లోనవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి. అందుకు యోగా సహాయపడుతుంది.మీకు డయాబెటిస్ ఉంటే, దానిని ఆహారం మరియు వ్యాయామం ద్వారా నియంత్రించాలి. ఆరోగ్యకరమైన వ్యక్తులకు కూడా మీకు డయాబెటిస్ రాకుండా జీవనశైలిలో మార్పు తీసుకోండి.శరీర బరువు పెరిగేకొద్దీ, రక్తపోటు పెరిగి క్రమంగా గుండెపోటుకు కారణమవుతుంది.

శరీరం బరువును నియంత్రించడం అన్ని రకాల ఆరోగ్యానికి చాలా అవసరం.క్రమం తప్పకుండా వైద్యుడిని కలిసి వైద్య పరీక్షలు చేయించుకోవాలి, ఆరోగ్య పరంగా మీ శరీర పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోండి.కదలక, మెదలక బద్ధకంగా ఉండకండి. మీరు క్రమం తప్పకుండా నడుస్తుంటే శరీరంలో సరైన రక్త ప్రసరణ జరిగి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.కొవ్వు అధికంగా ఉన్న ఆహారాన్ని తినవద్దు (మితంగా తినండి). గుండె ఆరోగ్యాన్ని పెంచడానికి కొన్ని ఆహారాలు చాలా సహాయపడతాయి. ఆ ఆహారాల గురించి తెలుసుకోవడానికి తదుపరి స్లైడ్ చూడండి:మీకు చాక్లెట్స్ అంటే ఇష్టమా? ఇకపై చాక్లెట్ తినడానికి వెనుకాడవలసిన అవసరం లేదు. డార్క్ చాక్లెట్ తినడం వల్ల మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది గుండె జబ్బుల



ప్రమాదాన్ని 37% తగ్గిస్తుంది.వైన్ ద్రాక్ష నుండి తయారవుతుంది మరియు ఇందులో ఉండే కొలెస్ట్రాల్ ఒత్తిడిని తగ్గిస్తుంది. శరీరంలో అధిక కొవ్వు మరియు చెడు కొలెస్ట్రాల్ రక్త ప్రసరణను నిరోధించడం వల్ల గుండెపోటుకు కారణమవుతుంది. శరీరంలో రక్త ప్రసరణను సులభతరం చేయడానికి వైన్ సహాయపడుతుంది.మీ గుండె వెచ్చగా ఉండటానికి డ్రై ఫ్రూట్స్ తినాలి. అవును డ్రై నట్స్ గుండెపోటు వంటి తీవ్రమైన సమస్య నుండి మిమ్మల్ని బలితీసుకోకుండా నిరోధిస్తాయి.



# రిఫైన్డ్ ఆయిల్ హార్ట్ హెల్త్ కు మంచిదా? చెడ్డదా? సమాధానం ఇక్కడ ఉంది!!గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోండి!!




ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29 న వరల్డ్ హార్ట్ డే (ప్రపంచ హ ృదయ దినోత్సవం) జరుపుకుంటారు. నూనెలకు గుండె ఆరోగ్యానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. నూనె లేకుండా కూరలు, వినడానికి బాగానే వుంటాయి... తినడానికే కాస్త ఇబ్బందిగా ఉంటుంది. అస్సలు నూనె లేకుండా ఎలా తినలేమో నూనె ఎక్కవయినా తినలేం. వంటలలో ఎంత నూనె వాడాలి అన్నదానికి ఇప్పటి వరకూ కచ్చితమైన కొలమానం ఏదీ లేదు. ఏ సరుకుల దుకాణాలు, షాప్స్ లో వివిధ రకాల నూనెలు ఎంపిక చేసుకోవడానికి కూడా వీలుపడన్ని పేర్లు గల నూనెలు ప్రస్తుత మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి.ఎవరి అలవాట్లను బట్టి వాళ్ళు నూనె ఎంపిక చేసుకుని, ఇంటికి తెచ్చుకుని కూరుల్లో నూనె వేస్తుంటారు.మనం రోజూ వంటలకు వినియోగించే నూనెలు నిజంగా నూనేలేన అని మనకు సందేహం?ఎందుకంటే గతంలో నూనెలు ఆయిల్ మిల్లుల నుండి తీసుకొచ్చి వాడే వారు. అలా ఆయిల్ మిల్లులు, గానుగల్లో వండిన నూనెల నుండి మంచి వాసన వచ్చేవి. ఇవి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. కానీ ఇప్పుడో కేజీ పల్లి కి కేజీ ఆయిల్ ఎట్లా సాధ్యం ?టెక్నాలజీ కావచ్చు అదే అండి రసాయనాలు కలిపే టెక్నాలజీ తయారు చేసిన నూనె 2 ఇయర్స్ నిల్వ ఉంటదటఅసలు స్వచ్ఛమైన నూనె 2నెలల కంటే ఎక్కువ సమయం నిల్వ ఉంచకూడదు, ఎప్పుడు గది ఉషో?గ్రత వద్ద ఓ మూలలో ఉంచాలి. ఈ శుద్ధమైన నూనెకు వాసన ఎక్కువగా ఉంటుంది, బాగా జిగురు జిగురుగా ఉంటుంది. చిక్కగా మంచి వాసన వస్తూ ఉంటుంది. నూనెలో ఉండవలసిన ముఖ్య అంశం జిగురు పదార్థం, ప్రోటీన్స్. ఆ జిగురును వేరు చేస్తే నూనె మిగలదు. నూనెలో వాసన రూపంలో ఉండే ఆర్గానిక్ కంటేంటే ప్రోటీన్స్, ఫ్యాటీ యాసిడ్స్. నూనెని రిఫైండ్ చేసినపుడు జిగురు, వాసన పోతాయి. ఇక లాభం ఏముంటుంది?ఈ రోజు శుద్ధి చేసిన నూనెకు మరియు గుండె ఆరోగ్యానికి మద్య సంబంధాన్ని తెలుసుకుందాం.శుద్ధమైన నూనె అంటే నాన్ రిఫైండ్ నూనె.భారతదేశంలో 50 సంవత్సరాలకు పూర్వం వరకు ఈ రిఫైండ్ ఆయిల్ లేదు. రిఫైండ్ నూనె చేసేటప్పుడు 6 రకాల హానికరమైన కెమికల్స్, డబుల్ రిఫైండ్ చేసేటప్పుడు 13 రకాల హానికరమైన కెమికల్స్ వాడతారు. హెక్సేన్ వంటి రసాయనాలు ముందుముందు మన శరీరంలో వాటంతట అవే విషాన్ని పుట్టిస్తాయి. ఈ రిఫైండ్ ఆయిల్‌లో మన శరీరానికి కావలసిన జిగురు, వాసన , ప్రోటీన్స్ ,

ఫ్యాటీ యాసిడ్స్ ఏవీ ఉండవు.ప్రపంచ హ ృదయ దినోత్సవం కనోలా లేదా రాప్సీడ్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, కనోలా ఆయిల్, మొక్కజొన్న నూనె, పొద్దుతిరుగుడు నూనె, కుసుమ నూనె మరియు వేరుశెనగ నూనెతో సహా వివిధ రకాల శుద్ధి చేసిన కూరగాయల ఆధారిత నూనెలు ఉన్నాయి. శుద్ధి చేసిన నూనెలు అధిక ఉషో?గ్రతల వద్ద స్థిరంగా ఉంటాయి.శుద్ధి చేసిన నూనె వంట నూనెలో ఎక్కువగా ఉపయోగించే రకం అని వివిధ అధ్యయనాలు సూచించాయి, ఎందుకంటే ప్రజలు దీనిని 'శుద్ధి చేసిన' స్వభావం కారణంగా వంట కోసం ఎంచుకుంటారు. శుద్ధి చేసిన నూనెలు వంట నూనెగా ఉపయోగించడం సురక్షితమని ఫుడ్స్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూ×%) సైంటిఫిక్ ప్యానెల్ చెప్పినప్పటికీ, నూనె యొక్క ప్రతికూల ప్రభావాలు దాని ఆమోదయోగ్యమైన సానుకూల ప్రభావాలను అణచివేస్తాయి.శుద్ధి చేసే విస్త ృతమైన ప్రక్రియలో నూనెను ఆక్సిడైజేషన్ ద్వారా ట్రాన్స్ ఫ్యాట్ గా మారుస్తుంది, తరువాత ట్రాన్స్ ఫ్యాట్ తీవ్రమైన వాసన తొలగించడానికి డీడోరైజ్ చేయబడుతుంది. అవోకాడో, నువ్వులు లేదా ఆలివ్ అయినా, శుద్ధి చేసిన నూనె ఏరకమైన నూనెలు అయినప్పటికీ, శుద్ధి సుదీర్ఘ ప్రక్రియకు లోబడి ఉండటం వల్ల, ఈ ప్రక్రియలో నూనె నాణ్యతను దెబ్బతీస్తుంది. కొన్ని శుద్ధి చేసిన నూనెలు హైడ్రోజనేషన్ ప్రక్రియకు లోనవుతాయి, ఇది నూనెలలోని కొవ్వు ఆమ్లాలను మరింత దెబ్బతీస్తుంది, ట్రాన్స్ ఫ్యాటీ ఆమ్లాలను సృష్టిస్తుంది.నూనెలు శుద్ధి చేయడంలో ఉపయోగించే ఇంటెన్సివ్ కెమికల్స్ మరియు యాంత్రిక ప్రక్రియలో నూనెల్లో నాణ్యతను తగ్గిపోతుంది. శుద్ధి చేసిన నూనెలలో ఇన్ఫ్లమేటరీ ఒమేగా -6 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి మరియు టాక్సిక్ కెమికల్స్ ఉపయోగించడం వల్ల ఆరోగ్య పరంగా ఇవి శరీరంలో మంటను కలిగిస్తాయి, రక్తంలో ట్రైగ్లిజరైడ్లను పెంచుతాయి మరియు ఇన్సులిన్ ప్రతిస్పందనను మరింత బలహీనంగా దిగజార్చుతాయి. అధ్యయనాల ప్రకారం శుద్ధి చేసిన నూనె వినియోగం వల్ల డయాబెటిస్, క్యాన్సర్ మరియు గుండె జబ్బులతో సంబంధం ఉన్నట్లు నిర్ధారించాయి.నూనెలు శుద్ధి ప్రక్రియలో ఉపయోగించే సోడియం హైడ్రాక్సైడ్ అల్సర్స్, గ్యాస్ట్రోఎంటెరిటిస్ మరియు ఇతర గ్యాస్ట్రిక్ సమస్యలను కలిగిస్తుంది. ఈ రసాయనాలు కూడా శ్వాసకోశ వ్యాధుల బారిన పడేలా చేస్తాయి మరియు మెదడుకు రక్త ప్రసరణ ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయి.శుద్ధి చేసిన నూనెలను ద్రావకాలను ఉపయోగించి వాటి ద్వారా సంగ్రహిస్తారు, తరువాత ఇది బ్లీచింగ్, డీయోడోరైజింగ్ మరియు మొదలైన యాంత్రిక ప్రక్రియ వల్ల నూనెల్లో వాసన కోల్పోతుంది. ఈ ప్రక్రియలో నూనె యొక్క అసలైన రుచి, రంగు మరియు వాసనను తగ్గిస్తుంది మరియు కొన్ని ప్రయోజనకరమైన యాంటీఆక్సిడెంట్లను కూడా తగ్గిస్తుంది. శుద్ధి చేసిన నూనెలు వినియోగించడం వల్ల గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావాలు చూపుతాయన్న విషయంలో చాలా అధ్యయనాలు జరిపారు. మరియు అనిమల్ ఫ్యాట్ తో పోల్చితే, ఈ శుద్ధి చేసిన కూరగాయల నూనెలు గుండె జబ్బులకు కారణమవుతాయని నొక్కి చెప్పబడింది. ఒక అధ్యయనంలో వెన్న వినియోగాన్ని శుద్ధి చేసిన కూరగాయల నూనెతో పోల్చారు. దాని తరువాతి హ ృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం పెరిగినట్లు కనుగొన్నారు.ట్రాన్స్ ఫ్యాట్ పుష్కలంగా ఉన్న శుద్ధి చేసిన నూనె గుండెపోటు మరియు గుండె జబ్బుల నుండి మరణించే ప్రమాదాన్ని పెంచుతుందని తేలింది.

# క్రికెట్ చచ్చిపోతుంది.. ప్రపంచకప్ అంటే పేరుకు తగ్గట్టుగా ఉండాలి..!




వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్-2023లో టూ టైమ్ వరల్డ్ ఛాంపియన్ వెస్టిండీస్ ఘోర పరాజయాలు ఎదుర్కొని, తొలిసారి వన్డే వరల్డ్‌కప్‌కు అర్హత సాధించలేకపోయిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో క్రికెట్ సర్కిల్స్‌లో ప్రపంచకప్ అర్హతలకు సంబంధించి పలు ఆసక్తికర చర్చలు తెరపైకి వచ్చాయి. ప్రపంచకప్ అంటే పేరుకు తగ్గట్టుగా కనీసం 16 దేశాలతో పోటీలు నిర్వహించాలని, అలా కాకుండా 4 ఏళ్లకు ఓ సారి జరిగే మెగా టోర్నీని 10 జట్లకే పరిమితం చేసి, విండీస్‌లా మేలైన జట్లకు అన్యాయం చేయడం సమంజసం కాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయాన్ని నెదర్లాండ్స్ మాజీ క్రికెటర్ స్టీఫెన్ మైబుర్గ్ సైతం చెప్పుకొచ్చాడు. వాస్తవ విషయం ఏంటంటే.. పరిమిత జట్లతో ప్రపంచకప్ నిర్వహించడం వల్ల క్రికెట్ చచ్చిపోతుంది. ప్రపంచకప్ పేరుకు తగ్గట్టుగా ప్రపంచం నలుమూలల నుంచి జట్లకు ప్రాతినిధ్యం లభించాలి. మెగా టోర్నీలో కనీసం 16 జట్లైనా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి. అన్ని క్రీడల మెగా టోర్నీల్లో జట్ల సంఖ్య పెరుగుతుంటే క్రికెట్‌లో మాత్రం జట్లను తగ్గించుకుంటూ వస్తున్నారు. వెస్టిండీస్ లాంటి జట్టు వరల్డ్‌కప్ ఆడటం లేదన్న విషయం తలుచుకుంటే చాలా బాధ అనిపిస్తుంది అంటూ స్టీఫెన్ మైబుర్గ్ అ?న్నాడు. మరి ఈ విషయంలో మీ అభిప్రాయం ఏంటో కామెంట్ రూపంలో తెలియజేయండి. కాగా, ప్రస్తుతానికి (జులై 3) వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ పోటీల ద్వారా శ్రీలంక వన్డే వరల్డ్ కప్‌కు అర్హత సాధించింది. రెండో బెర్త్ కోసం జింబాబ్వే, స్కాట్లాండ్ మధ్య పోటీ నెలకొని ఉంది. రేపు ఈ ఇరు జట్ల మధ్య జరుగబోయే మ్యాచ్‌తో రెండో బెర్త్‌పై కూడా దాదాపుగా క్లారిటీ రానుం?ది. సూపర్ సిక్స్‌లో తొలి రెండు స్థానాల్లో ఉండే జట్లు క్వాలిఫయర్స్ ఫైనల్‌కు చేరడంతో పాటు ఈ ఏడాది చివర్లో భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు అర్హత సాధిస్తాయి. వన్డే వరల్డ్‌కప్‌కు భారత్ సహా 8 జట్లు నేరుగా అర్హత సాధించాయి. ఇటీవలే వరల్డ్‌కప్ షెడ్యూల్ కూడా విడుదలైంది.

# గెలుపు జోష్‌లో ఉన్న ఆసీస్‌కు భారీ షాక్.. ఇకపై కష్టమే..!



5 మ్యాచ్‌ల యాషెస్ సిరీస్‌లో 2-0 ఆధిక్యంలో ఉన్న ఆస్ట్రేలియాకు భారీ షాక్ తగిలింది. రెండో టెస్ట్ సందర్భంగా తీవ్రంగా గాయపడిన (కాలు బెణికింది) వారి తురుపు ముక్క, స్టార్ స్పిన్నర్ నాథన్ లయోన్ సిరీస్ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) అధికారికంగా ప్రకటించింది. లయోన్ స్థానంలో సీఏ ఎవరిని కొత్తగా ఎంపిక చేయలేదు. మూడో టెస్ట్‌కు లయోన్ స్థానంలో టాడ్ మర్ఫీ తుది జట్టులో ఉంటాడని తెలుస్తోంది. ఈ ఏడాది బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మర్ఫీ ప్రతిభను (4 టెస్ట్‌ల్లో 14 వికెట్లు) పరిగణలోకి తీసుకుని సీఏ అతనివైపు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రైట్ ఆర్మ్ ఆఫ్ స్పిన్నర్ అయిన మర్ఫీ.. ఆసీస్ తరఫున ఇప్పటి వరకు 4 మ్యాచ్‌లు ఆడాడు. ఆసీస్-ఇంగ్లండ్‌ల మధ్య మూడో టెస్ట్ హెడింగ్లే వేదికగా జులై 6 నుంచి మొదలు కానుంది. కాగా, రెండో టెస్ట్, రెండో రోజు ఆటలో బెన్ డకెట్ క్యాచ్ అందుకోబోతూ నాథన్ లయోన్ కాలు బెణికింది. యాదృచ్ఛికంగా ఈ మ్యాచ్ లయోన్‌కు తన కెరీర్‌లో వరుసగా వందో టెస్ట్ మ్యాచ్. గాయపడిన అనంతరం లయోన్ బరిలోకి దిగనప్పటికీ..నాలుగో రోజు జట్టు కోసం పెద్ద సాహసమే చేశాడు. కుంటుతూనే బ్యాటింగ్‌కు వచ్చి తన జట్టుకు అతి మూల్యమైన పరుగులు సమకూర్చాడు. ఈ మ్యాచ్‌లో లయోన్ లేకపోయినా ఆసీస్ 43 పరుగుల తేడాతో గెలుపొందింది. లార్డ్స్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో ఆసీస్ అంతిమంగా విజయం సాధించినప్పటికీ.. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (214 బంతుల్లో 155; 9 ఫోర్లు, 9 సిక్స్‌లు) వారికి ముచ్చెమటలు పట్టించి, మూడు చెరువుల నీళ్లు తాపించాడు. వీరోచితమైన ఇన్నింగ్స్‌తో తన జట్టును గెలిపించినంత పని చేశాడు. ఆసీస్ నిర్ధేశించిన 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒక్కడే అద్భుతమైన పోరాటం చేశాడు. జట్టులో డకెట్? (83) మినహా మిగతా వారెవ్వరి నుంచి సహకారం? లభించకపోవడంతో ఇంగ్లండ్ 327 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది.

# షారుఖ్ ఖాన్ ఊచకోత.. మెరుపు అర్ధశతకం, బంతితోనూ మ్యాజిక్



తమిళనాడు ప్రీమియర్ లీగ్ 2023లో భాగంగా మధురై పాంథర్స్‌తో నిన్న (జులై 2) జరిగిన మ్యాచ్‌లో కోవై కింగ్స్ సారధి షారుఖ్ ఖాన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో (53, 2/35) మెరిశాడు. ఫలితంగా అతని జట్టు కోవై కింగ్స్ 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. షారుఖ్ ఖాన్ ఊచకోత.. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కోవై కింగ్స్.. సురేశ్ కుమార్ (29 బంతుల్లో 64; 6 ఫోర్లు, 4 సిక్సర్లు), సచిన్ (51 బంతుల్లో 67; 5 ఫోర్లు, 2 సిక్సర్లు), షారుఖ్ ఖాన్ (23 బంతుల్లో 53; 6 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు అర్ధశతకాలతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ఆరంభంలో సురేశ్ కుమార్, ఆఖర్లో షారుఖ్ ఖన్ రెచ్చిపోయి ఆడారు. ముఖ్యంగా షారుఖ్ ఖాన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదాడు. బంతితోనూ మెరిసిన షారుఖ్..తొలుత బ్యాట్‌తో ఇరగదీసిన షారుఖ్ ఖాన్. ఆతర్వాత బంతితోనూ రాణించాడు. 209 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన మధురై పాంథర్స్‌ను షారుఖ్ ఖాన్ (2/35).. సిద్దార్థ్ (3/32), యుదీశ్వరన్ (2/16), సుబ్రమణ్యన్ (1/26), గౌతమ్ కన్నన్ (1/40) సాయంతో దెబ్బకొట్టాడు. ఫలితంగా మధురై పాంథర్స్ 18 ఓవర్లలో 164 పరుగులకే కుప్పకూలి, 44 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. పాంథర్స్ ఇన్నింగ్స్‌లో సురేశ్ లోకేశ్వర్ (41) టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# బ్యాట్ ఝులిపించిన సునీల్ నరైన్.. 7 ఫోర్లు, 6 సిక్సర్ల సాయంతో విధ్వంసం



టీ20 బ్లాస్ట్‌లో భాగంగా ఎసెక్స్‌తో నిన్న (జులై 2) జరిగిన మ్యాచ్‌లో విండీస్ ఆటగాడు, సర్రే ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ సత్తా చాటాడు. ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌లో (4-0-42-1) తేలిపోయిన నరైన్..బ్యాటింగ్‌లో రాణించి అజేయమైన మెరుపు అర్ధసెంచరీతో (37 బంతుల్లో 78 నాటౌట్; 7 ఫోర్లు, 6 సిక్సర్లు) మెరిశాడు. నరైన్ బ్యాట్‌తో విజృంభించినా, అతని జట్టు సర్రే మాత్రం విజయం సాధించలేకపోయింది. కెప్టెన్ క్రిస్ జోర్డన్ (4-0-23-1) మినహా మిగతా బౌలర్లంతా ధారాళంగా పరుగులు సమర్పించుకోవడంతో ఆ జట్టు 3 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ సామ్ కర్రన్ (4-0-45-1), ఆసీస్ పేసర్ సీన్ అబాట్ (4-0-47-1) సహా అంతా విఫలమయ్యారు. ఫెరోజ్ ఖుషి (35 నాటౌట్), డేనియల్ లారెన్స్ (58), మైఖేల్ కైల్ పెప్పర్ (75) ఎసెక్స్‌కు గెలిపించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సర్రే.. సునీల్ నరైన్ రాణించడంతో నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. నరైన్‌తో పాటు సర్రే ఆటగాళ్లు విల్ జాక్స్ (23), జేసన్ రాయ్ (28), జేమీ ఓవర్టన్ (23), టామ్ కర్రన్ (12) మాత్రమే రెండంకెల? స్కోర్ చేశారు. ఎసెక్స్ బౌలర్లలో డేనియల్ సామ్స్, ఆరోన్ బియర్డ్, సామ్ కుక్, హార్మర్, స్నేటర్, పాల్ వాల్టర్ తలో వికెట్ పడగొట్టారు. ఆఖరి బంతికి సిక్సర్ కొట్టి గెలిపించాడు..అనంతరం బరిలోకి దిగిన ఎసెక్స్.. నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఇన్నింగ్స్ చివరి బంతికి విజయం సాధించింది. సీన్ అబాట్ బౌలింగ్‌లో ఫెరోజ్ ఖుషీ ఆఖరి బంతికి సిక్సర్ బాది ఎసెక్స్‌ను గెలిపించాడు.


# క్రీడాస్ఫూర్తి టీమ్‌ఇండియాకేనా? మీకు వర్తించదా?: ఆసీస్‌పై మండిపడ్డ గంభీర్

యాషెస్ సిరీస్ రెండో టెస్టులో ఆస్ట్రేలియానే విజయం సాధించింది. దీంతో ఐదు టెస్టుల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే.. ఈ టెస్టు ఐదో రోజు ఆటలో ఇంగ్లాండ్ బ్యాటర్ బెయిర్ స్టో ఔటైన విధానం వివాదానికి దారితీసింది. దీంతో ఆసీస్ క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించిందంటూ పలువురు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు గౌతమ్ గంభీర్ కూడా ఆస్ట్రేలియా జట్టుపై తీవ్రంగా స్పందించాడు. "హే స్లెడ్జర్స్.. క్రీడా స్ఫూర్తి మీకు వర్తించదా..? కేవలం ఇండియన్స్‌కేనా?" అంటూ ట్విటర్‌లో గంభీర్ మండిపడ్డాడు. అసలేం జరిగిందంటే.. చివరి రోజు తొలి సెషన్ ఆటలో ఇంగ్లాండ్ 193/5గా ఉన్న సమయంలో.. గ్రీన్ బౌన్సర్‌ను తప్పించుకునేందుకు బెయిర్‌స్టో కిందకు వంగాడు. బంతి వికెట్ కీపర్ కేరీ చేతుల్లోకి వెళ్లింది. ఇంతలో ఓవర్ పూర్తయిందనే ఉద్దేశంతో బెయిర్‌స్టో క్రీజు దాటాడు. వెంటనే వికెట్ కీపర్ అలెక్స్ కేరీ బంతిని కింద నుంచి విసిరి స్టంప్స్ పడగొట్టాడు. దీంతో ఆస్ట్రేలియా ఆటగాళ్లందరూ అప్పీల్ చేయగా.. బెయిర్‌స్టో, స్టోక్స్‌తో పాటు ఇంగ్లాండ్ క్రికెటర్లు, స్టాండ్స్‌లోని అభిమానులు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. బెయిర్‌స్టో పరుగు తీసేందుకు ప్రయత్నించలేదు కాబట్టి మూడో అంపైర్ ఎరాస్మస్ నాటౌట్ అంటాడేమోనని అనుకున్నారు. కానీ బంతి డెడ్ కాలేదని భావించి బెయిర్‌స్టోను అతడు స్టంపౌట్‌గా ప్రకటించాడు. దీంతో ఆస్ట్రేలియా సంబరాల్లో తేలిపోగా.. ఇంగ్లాండ్ ఆటగాళ్లు షాక్‌లో మునిగిపోయారు. ఆసీస్ కెప్టెన్ కమిన్స్‌తో బెయిర్‌స్టో, మరో ఎండ్‌లో ఉన్న కెప్టెన్ స్టోక్స్ మాట్లాడినా ఫలితం లేకపోయింది. ఈ ఘటన అనంతరం స్టేడియంలోని ఇంగ్లాండ్ అభిమానులు ఆస్ట్రేలియాపై విమర్శలు చేస్తూ కేకలు వేశారు. "ఇది పాత ఆసీస్ జట్టే.. ఎప్పుడూ మోసం చేస్తూనే ఉంటుంది" అని నినాదాలు చేస్తూ గతంలో బాల్ టాంపరింగ్‌కు పాల్పడిన ఘటనను వారు గుర్తు చేశారు. ఇక ఈ ఘటనపై ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ మ్యాచ్ అనంతరం స్పందించాడు. 'రన్నౌట్ అప్పీల్‌ను కమిన్స్ ఉపసంహరించుకోవాల్సి ఉండేదని స్టోక్స్ అన్నాడు. దీనిపై మీరేమంటారు?' అని ప్రశ్నించగా.. 'ఓకే' అంటూ కమిన్స్ క్లుప్తంగా సమాధానమిచ్చాడు.




# విండీస్ పతనానికి కారణమదే: సెహ్వాగ్

దిల్లీ: ప్రాంతీయ రాజకీయాలే వెస్టిండీస్ క్రికెట్‌ను దెబ్బ తీశాయని భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. "వెస్టిండీస్ వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించలేకపోవడం సిగ్గు చేటు. నైపుణ్యం ఉంటే సరిపోదు. రాజకీయాలకు అతీతంగా ఒక జట్టును నడిపించాలనడానికి విండీస్ మంచి ఉదాహరణ. రాజకీయాలే ఆ జట్టును దెబ్బ తీశాయి. ఇంతకుమించి పడిపోవడానికి విండీస్‌కు ఇంకేమి మిగల్లేదు" అని వీరూ ట్వీట్ చేశాడు. "వన్డే ప్రపంచకప్‌కు విండీస్ అర్హత సాధించలేకపోవడం చూస్తే బాధ కలుగుతోంది. వాళ్లకు టీ20లు అంటేనే ఆసక్తి ఉంది. దేశానికి ఆడడాన్ని గర్వకారణంగా భావించట్లేదు" అని 1982 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు సభ్యుడు మదన్‌లాల్ అన్నాడు. విండీస్ బలంగా పుంజుకుంటుందని టీమ్‌ఇండియా మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్ ఆశాభావం వ్యక్తం చేశాడు. "విండీస్ అంటే నాకెంతో ఇష్టం. ప్రపంచ క్రికెట్లో నంబర్‌వన్ జట్టుగా నిలిచే సత్తా వారికి ఉందని ఇప్పటికీ నమ్ముతున్నా" అని గౌతి ట్వీట్ చేశాడు. ఈ పతనం ఇప్పటిది కాదు: వెస్టిండీస్ క్రికెట్ పతనం ఇప్పటిది కాదని.. ప్రస్తుత జట్టులోని ఆటగాళ్లు ఆటలోకి రాకముందు నుంచే మొదలైందని వెస్టిండీస్ మాజీ పేసర్ ఇయాన్ బిషప్ అన్నాడు. "నెమ్మది నెమ్మదిగా జరిగిన పతనమిది. ప్రస్తుత జట్టు క్రికెట్ మొదలుపెట్టక ముందే వెస్టిండీస్ పతనం మొదలైంది. దాదాపు పదేళ్లుగా మా జట్టు వన్డేల్లో అగ్ర జట్లపై సరైన ప్రదర్శన చేయట్లేదు. టీ20ల్లో మాత్రమే రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్లు అయ్యాం. ఆ తర్వాత ఇంకా మెరుపులు లేవు. పతనం వేగంగా సాగింది. ఒకప్పుడు ప్రపంచాన్ని ఏలినట్లుగా మా జట్టు ఇప్పుడు లేదు. మిగిలిన జట్లు రోజు రోజుకు బలపడితే విండీస్ బలహీనంగా మారింది. సుదీర్ఘ ఫార్మాట్ ఆడే నైపుణ్యం ఆటగాళ్లలో తగ్గిపోయింది. కరీబియన్ బోర్డు ఆర్థిక సంక్షోభం కూడా ఇందుకు కారణం.




## అతడు అన్ రొమాంటిక్ .. బోయ్ ఫ్రెండ్ పై స్టార్ హీరోయిన్!

ప్రియుడు శాంతను హజారికాతో శ్రుతిహాసన్ ప్రేమైక జీవనం గురించి నిరంతరం అభిమానుల్లో డిబేట్ నడుస్తూనే ఉంటుంది. శృతి హాసన్- శంతను హజారికా లవ్ లైఫ్ గురించిన ప్రతి అప్ డేట్స్ ఇన్ స్టా వేదికగా వీక్షించే అభిమానులు ప్రతిదీ విశ్లేషిస్తుంటారు. శ్రుతి స్వయంగా అన్ని విషయాలను అభిమానులకు సోషల్ మీడియాల ద్వారా చేరవేయడమే దీనికి కారణం. ప్రియుడు శాంతాను హజారికాతో శ్రుతి సరదాగా ఉల్లాసంగా గడిపే



ఆరోగ్యకరమైన అనుబంధాన్ని కలిగి ఉంది.శాంతనుతో ఇన్ స్టా వేదికగా శ్రుతి షేర్ చేసిన ఫోటోలు వీడియోలు ఇందుకు సాక్ష్యం. చిరకాల బాయ్ ఫ్రెండ్ శాంతనుతో ప్రతి రొమాంటిక్ సందర్భాన్ని శ్రుతి సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేస్తూనే ఉంది. తాజాగా ఈ బ్యూటీ ఒక అందమైన ఫోటోని షేర్ చేసింది. అంతేకాదు.. శంతను భూమిపై అత్యంత శృంగారభరితమైన మానవుడు! అని సరదాగా వ్యాఖ్యానించింది.తన భాగస్వామిపై చేసిన వ్యాఖ్యను సందర్భాన్ని పరిశీలిస్తే జీవితంలో ప్రతి క్షణాన్ని శ్రుతి ఎంతగా ఆస్వాధిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఇంతకీ ఆ ఇరువురి నడుమా అసలేం జరిగింది? అంటే..: శృతి తన కోసం పువ్వులు ఆర్డర్ చేసింది.. కానీ శాంతను వాటిని తీసుకున్నాడు.అందువల్ల అతనితో సరదాగా పరిహాసానికి పాల్పడింది శ్రుతి. ఈ పువ్వులు ఎక్కడ నుండి వచ్చాయి శాంతానూ? నేను వాటిని నా కోసం ఆర్డర్ చేసాను సరేనా? ఈ భూమిపై అత్యంత శృంగారభరితమైన మానవుడు కాబట్టి మీరు నాకు పువ్వులు ఇవ్వరు.. అంటూ సరదా వ్యాఖ్యల్ని సామాజిక మాధ్యమాల్లో జోడించింది.క్రాక్ తో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రుతి హాసన్ ఆరంభమే బ్లాక్ బస్టర్ అందుకుని అటుపై సీనియర్ హీరోలతో వాల్తేరు వీరయ్య- వీర సింహారెడ్డి లాంటి కమర్షియల్ ఎంటర్ టైనర్ లలో నటించింది. బ్యాక్ టు బ్యాక్ గా విజయాల్ని అందుకుంది. . 2021 నుంచి శ్రుతి కెరీర్ అజేయంగా ముందుకు సాగుతోంది.ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న సాలార్ లో ప్రభాస్ సరసనా శ్రుతి నటిస్తున్న సంగతి తెలిసిందే. నేచురల్ స్టార్ కెరీర్ లో 30వ చిత్రం అయిన నాని 30లో కూడా శ్రుతి నటించనుందని సమాచారం.

## ఏంటి 'ప్రాజెక్ట్ కె' స్టోరీ.. ఆ సిరీస్లా ఉంటుందా?



మూడో ప్రపంచ యుద్ధం నేపథ్యంలో సైన్స్ ఫిక్షన్ కథాంశంతో రానున్న సూపర్ హీరో మూవీ 'ప్రాజెక్ట్ కె'. 'మహానటి' ఫేమ్ నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ హాట్ బ్యూటీలు దీపికా పదుకొణె దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాలోని పాత్రలను.. ఇతిహాస ఆధారిత పాత్రల స్ఫూర్తితో తీర్చిదిద్దుతున్నారని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది.అయితే తాజాగా ఈ సినిమాలోని ప్రభాస్ పాత్రకు సంబంధించి ఓ వార్త బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ విష్ణు అవతారంలో కనిపించనున్నారని విష్ణు పాత్ర స్ఫూర్తితో తీర్చిదిద్దుతున్నారని అంటున్నారు. ఇతిహాసాల ప్రకారం ఈ కలియుగం ముగింపు సమయంలో చెడును అంతం చేసేందుకు విష్ణు 'కల్కి' అనే అవతారం ఎత్తుతారని ఎప్పటి నుంచో ప్రచారంలో ఉంది. అయితే ఇప్పుడా ఈ కల్కి పాత్రలోనే అత్యున్నత సాంకేతికను ఉపయోగించి ప్రభాస్ను చూపిస్తారని అంటున్నారు.అయితే ఇదే సమయంలో ఈ 'ప్రాజెక్ట్ కె' ను ఓ వెబ్సిరీస్తో పోలుస్తున్నారు. 'అసుర్' అనే సిరీస్ తరహాలో ఈ చిత్ర కథాంశం ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు. అర్షద్ వార్సి బరున్ సోబ్టి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సిరీస్ మైథాలజీ నేపథ్యంలో క్రైమ్ థ్రిల్లర్గా తెరకెక్కించారు.ఈ సిరీస్లో ఫారెన్సిక్ నిపుణులు.. తనను తాను అసురకాళీగా భావించే ఓ సీరియల్ కిల్లర్ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. ఇప్పుడు 'ప్రాజెక్ట్ కె'లోనూ యూనివర్సల్ స్టార్ కమల్హాసన్ పాత్ర కూడా ఈ అసుర కాళీ తరహాలో ఉంటుందని.. ఆయన్ను అంతం చేసేందుకే ప్రభాస్ విష్ణు అవతారమైన కల్కిగా కనిపిస్తారని అంటున్నారు. ఈ విషయాల్ని పక్కనపెడితే.. ప్రభాస్ పాత్ర.. విష్ణు అవతారానికి అనుగుణంగా తీర్చిదిద్దుతారనేది నిజమే! కానీ 'ప్రాజెక్ట్ కె'కు.. 'అసుర'వెబ్ సిరీస్కు నెటిజన్లు అభిప్రాయపడుతున్నట్టుగా ఎటువంటి పోలీక ఉండకపోవచ్చు. ఎందుకంటే 'ప్రాజెక్ట్ కె'లో ఉన్న స్కేల్ విషన్ ఎగ్జక్యూషన్ బడ్జెట్ అన్ని.. ఎవరూ ఊహించని విధంగా భారీ రేంజ్లో ఉన్నాయి. 'అసరు' అనేది ఓ క్రైమ్ థ్రిల్లర్ మాత్రమే. కానీ 'ప్రాజెక్ట్ కె' మున్నపెన్నడు చూడని అతిభారీ సైన్స్ ఫిక్షన్ విజువల్ ఫిల్మ్గా రూపొందుతోంది. ఇకపోతే ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ బ్యానర్పై నిర్మిస్తున్నారు. అశ్వనీదత్ నిర్మాత. ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



## సీతమ్మ డెబ్యూ ఫిక్సైంది!

మరాఠీ బ్యూటీ మృణాల్ ఠాకూర్ 'సీతారామం'లో సీత పాత్రతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన సంగతి తెలిసిందే. ఈ విజయంతో వెంటనే బిజీ హీరోయిన్ అవుతుందని భావించినా.. అది కాస్త ఆలస్యంగా జరుగుతోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ నాని..విజయ్ దేవరకొండ సినిమాల్లో నటిస్తోంది.ఈ నేపథ్యంలో అమ్మడికి మరో జాక్ పాట్ తగిలింది. ఇదే మూవ్ మెంట్ లో కోలీవుడ్ లో కూడా లాంచ్ అవుతుంది. అదీ అగ్ర దర్శకుడు మురగదాస్ సినిమాతో ఎంట్రీ ఇవ్వడం సంచలనంగా మారింది. అవును.మురగదాస్ కొత్త చిత్రంలో బ్యూటీ లాక్ అయినట్లు తెలుస్తోంది. శివ కార్తికేయన్ హీరోగా ముగరదాస్ ఓ భారీ బడ్జెట్ సినిమా తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం పలువురి భామల్ని పరిశీలించి చివరిగా మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసారు. స్టోరీ నచ్చడం సహా పెద్ద సినిమాలో ఛాన్స్ రావడంతో మృణాల్ మరో ఆలోచన లేకుండా సైన్ చేసింది. ప్రస్తుతం మృణాల్ పై టెస్ట్ షూట్ నిర్వహించడానికి మురగదాస్ సన్నాహాలు చేస్తున్నారు.అయితే ఇక్కడో ట్విస్ట్ ఉంది. టెస్ట్ షూట్ లో పాస్ అయితేనే అవకాశం. లేదంటే నిర్మోహ మాటంగా ప్రాజెక్ట్ నుంచి తొలగించే అవకాశం ఉంటుంది. సాధారణంగా హీరోయిన్ల విషయంలో మురగదాస్ టెస్ట్ షూట్ లు నిర్వహించారు. ఆయన కథ అంతా హీరోల చుట్టూనే తిరుగుతుంది కాబట్టి...హీరోయిన్లకు అంత ప్రాధాన్యత ఉండదు. కానీ శివకార్తికేయన్ సినిమా లో హీరోయిన్ పాత్ర కి ప్రాధాన్య ఉండటంతో టెస్ట్ షూట్ వరకూ తీసుకురావడానికి మురగదాస్ కి చాలా సమయం పట్టిందిట.పాత్ర పరంగా యాప్ట్ అవుతుందని మృణాల్ని తీసుకున్నారు. అయితే టెస్ట్ తర్వాతనే మృణాల్ కొనసాగుతుందా? లేదా? అన్నది క్లారిటీ వస్తుందని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. హీరో ఇమేజ్ బేస్ట్ చిత్రాల్లో స్టార్ హీరోయిన్ తీసుకుంటే వాళ్లకి ఎలాంటి టెస్ట్ షూట్ ఉండదు. కానీ మృణాల్ కెరీర్ ఈ మధ్యనే మొదలవ్వడంతో టెస్ట్ షూట్ కూడా అనివార్యమని భావించినట్లు తెలుస్తోంది.



## 'భాగ్ సాలే'... కొత్త కామెడీ టైమింగ్ మూవీ



శ్రీ సింహా హీరోగా నేహా సోలంకి హీరోయిన్ గా నటించిన చిత్రం భాగ్ సాలే. ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీ గా ఈ సినిమా తెరకెక్కింది. జూలై 7న ఈ సినిమా రిలీజ్కు రెడీ అవుతోంది. ఈ క్రమంలో సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ను ఆదివారం నిర్వహించారు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ప్రముఖ దర్శకులు హరీష్ శంకర్ దశరథ్ వశిష్ట వంటి వారు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు.దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ... మత్తువదలరా సినిమా చూశాక సింహాకు ఫ్యాన్ అయ్యాను. కలర్ ఫోటో సినిమా చూసి కాళ భైరవకు ఫ్యాన్ అయ్యాను. ఈ ఇద్దరూ ఎంతో ఒదిగి ఎంతో సింపుల్గా ఉంటారు. ప్రణీత్ గతంలో తీసిన సూర్యకాంతం సినిమా నాకు నచ్చింది. భాగ్ సాలే కథ నాకు చెప్పాడు. నాకు చాలా బాగా నచ్చింది. ఈ సినిమా అంతా సరదాగా సాగుతూ ఉంటుంది. ప్రణీత్కు మంచి కామెడీ టైమింగ్ ఉంది. ఈ సినిమా కొత్త టైమింగ్ మూవీ అన్నాడు. సింహాలో మంచి టైమింగ్ ఉంటుంది. అంతే కాకుండా మంచి సంస్కారం వ్యక్తిత్వం ఉంది' అని అన్నారు.హీరో శ్రీ సింహా మాట్లాడుతూ.. మా సినిమా కోసం వీడియో బైట్ ఇచ్చిన చిరంజీవి గారికి థాంక్స్. వాయిస్ ఓవర్ ఇచ్చిన సిద్దు జొన్నలగడ్డకు థాంక్స్. రాజీవ్ మామ జాన్ వంటి సీనియర్లతో నటించడం ఆనందంగా ఉంది. కాళ భైరవ మాకు మ్యూజిక్ చేయడం ఆనందంగా ఉంది. ప్రణీత్ అన్న ఎప్పుడూ కూడా ఇంప్రూవ్మెంట్ కోసం చూస్తుంటాడు. అందర్నీ కచ్చితంగా నవ్విస్తామ'ని అన్నారు.దర్శకుడు ప్రణీత్ బ్రాహ్మండపల్లి మాట్లాడుతూ.. ట్రైలర్ చూసి చిరంజీవి గారు కాంప్లిమెంట్ ఇవ్వడం మరిచిపోలేని ఘటన. ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు నాకు మా అమ్మానాన్నలు ఎంతగానో సపోర్ట్ చేశారు. నా సిస్టర్ విన్నికి థాంక్స్. మా నిర్మాత అర్జున్ సర్తో ఒక్కసారి పని చేస్తే మళ్లీ మళ్లీ పని చేయాలనిపిస్తుంది. ఆయన మాకు ఎంతో సపోర్ట్ ఇచ్చారు. భాగ్ సాలే అనేది యూనిక్ టైటిల్. ఈ సినిమాలో అన్నీ కూడా యూనిక్ కారెక్టర్లుంటాయి.దశరథ్ మాట్లాడుతూ.. 'ట్రైలర్ చూశాను. నాకు చాలా బాగా వచ్చింది. కాళ భైరవ ఆర్ఆర్ అద్భుతంగా ఉంది. ప్రణీత్కు మంచి డైలాగ్స్ రాసే కెపాసిటీ ఉంది. సినిమా పెద్ద హిట్ అవుతుంది. చిత్రయూనిట్కు ఆల్ ది బెస్ట్' అని అన్నారు.వశిష్ట మాట్లాడుతూ.. 'ట్రైలర్ చాలా బాగుంది. ప్రణీత్కు కంగ్రాట్స్. సింహా టైమింగ్ బాగుంది. కాళ భైరవ సంగీతం బాగుంటుంది. మేం అంతా కూడా ఒకే కాలేజ్. జూలై 7న బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాల'ని కోరుకుంటున్నాను.విష్ణు ఇందూరి మాట్లాడుతూ.. 'ప్రణీత్ నాకు ముందు నుంచీ పరిచయం. ఈ సినిమా ట్రైలర్ చూశాను. సినిమా అద్భుతంగా ఉంటుందనిపిస్తుంది. కుర్రాళ్లంతా కలిసి తీసిన సినిమాను మనమంతా ఎంకరేజ్ చేయాలి. ఇప్పుడు అంతా కూడా పీరియడ్ డ్రామా యాక్షన్ డ్రామాలు వస్తుంటే.. ఓ క్రైమ్ కామెడీ జానర్లో సినిమాను తీసిన నిర్మాతలకు హ్యాట్సాఫ్.కాళ భైరవ మాట్లాడుతూ.. 'జూలై 7 కోసం నేను చాలా ఎదురు చూస్తున్నాను. రెండు గంటల సినిమా అస్సలు టైం తెలియకుండా అయిపోతుంది. ఒక్కసారి చూసిన వాళ్లు మళ్లీ కచ్చితంగా వచ్చి చూస్తారు' అని అన్నారు.

## పుష్ప 2 లో 'సింబా' రణవీర్.. ఇందులో నిజమెంత?

'పుష్ప : ది రూల్' (పుష్ప2) ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో నంబర్-1 స్థానంలో ఉంది. ముఖ్యంగా హిందీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్నారని సర్వేలు చెబుతున్నాయి. టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో మలయాళీ సూపర్ స్టార్ ఫహద్ ఫాజిల్ రిఫికల్ పోలీస్ అధికారిగా నటిస్తున్న సంగతి తెలిసిందే.కాస్టింగ్ పరంగా బిగ్ వెంచర్ ఇది. తాజా సమాచారం మేరకు.. బాలీవుడ్ ఎనర్జిటిక్ హీరో రణ్ వీర్ సింగ్ ఈ చిత్రంలో పోలీసు అధికారిగా ప్రత్యేక అతిథి పాత్రలో నటిస్తారని బాలీవుడ్ మీడియాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది పూర్తి స్థాయి పాత్ర కాదు. కేవలం అతిథి పాత్ర.. రణవీర్ సింగ్ పాత్ర పుష్పరాజ్ ను పరిచయం చేస్తుందని కూడా లీక్ అందింది. సినిమాలో కీలకమైన సన్నివేశంలో అతడు చురుకైన యువపోలీస్ గా రంగప్రవేశం చేస్తాడని సదరు కథనం వెల్లడిస్తోంది.అయితే దీనిపై ఇంకా అధికారికంగా ఎలాంటి ధృవీకరణ లేదు. నిజానికి రణవీర్ ఇటీవల వరుస ఫ్లాపుల అనంతరం స్థబ్దుగా ఉన్నాడు. ప్రఖ్యాత యష్ రాజ్ బ్యానర్ తోను అతడికి చెడిందని కథనాలొచ్చాయి. ఇలాంటి సమయంలో అతడు పుష్ప2లో అతిథి పాత్రలో నటించే ఛాన్సుందని గుసగుసలు వైరల్ అవుతున్నాయి. అయితే అందుకు ఆస్కారం ఉందని కన్ఫామ్ గా చెప్పలేం. బాలీవుడ్ మీడియాలో ఇలాంటి గాలి వార్తలు ఇటీవలి కాలంలో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వీటిలో ఎలాంటి నిజాలున్నాయో చెప్పలేని సన్నివేశం కనిపిస్తోంది. ప్రస్తుతానికి ఇది కేవలం గాసిగానే భావించాలి.ఈ చిత్రంలో ప్రత్యేక ఐటెమ్ నంబర్ లో దిశా పటాని స్పెషల్ ట్రీట్ ఉంటుందని.. సాయిపల్లవి ఓ కీలక పాత్ర పోషించనుందని ఇప్పటికే కథనాలొచ్చాయి. 'పుష్ప 2 గురించిన ప్రతి కొత్త అప్ డేట్ అభిమానులను ఉత్సాహపరుస్తోంది. పుష్ప 1 అద్భుతమైన విజయాన్ని సాధించాక మేకర్స్ సీక్వెల్ ను భారీగా తెరకెక్కించాలని నిర్ణయించుకున్నారు. దీనికోసం భారీ బడ్జెట్ ని వెచ్చించారని కథనాలొచ్చాయి. ఈ చిత్రానికి మూడవ భాగం కూడా ఉంటుందని 2025లో అది విడుదల కానుందని కూడా కథనాలు వెలువడ్డాయి.పార్ట్ 2 ని 'పుష్ప పాలన అంతర్జాతీయం' అనే ట్విస్ట్ తో ముగిస్తారు. ఆ తర్వాత అంతర్జాతీయ స్థాయిలో పుష్ప హవాని మూడో భాగంలో చూపిస్తారని కథనాలొచ్చాయి. అయితే మూడో భాగం గురించి ఇప్పటి వరకు ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. పుష్ప 2 షూటింగ్ షెడ్యూల్ విషయానికి వస్తే.. హైదరాబాద్ లో ఒక షెడ్యూల్ ను ముగించుకుని చిత్ర బృందం మరో షెడ్యూల్ కోసం బ్యాంకాక్ బయలుదేరుతుందని తెలిసింది.రష్మిక మందన్న .. అనసూయ తదితరులు పుష్ప 2లో నటిస్తున్నారు. తొలి భాగం మాదిరిగానే పుష్ప 2 కూడా హిందీ- తమిళం- తెలుగు- మలయాళం- కన్నడ భాషల్లో విడుదల కానుంది. సుకుమార్ ఈ సీక్వెల్ కి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంపై ఇప్పటికే చాలా బజ్ ఉంది. హిట్ సినిమా సీక్వెల్ పై ప్రతి అప్ డేట్ అందరిలోను ఉత్కంఠను పెంచుతున్నాయి.



## కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి. ఎస్ఎఫ్ఐ



కర్నూలు, జులై 3విభారె న్యూస్ :ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ జిల్లావ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీని అరికట్టాలని కలెక్టర్ ఎస్ఎఫ్ఐ బృందం వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగప్ప అబ్దుల్లా మాట్లాడుతూ కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో రకరకాల పేర్లతో ఫీజుల దోపిడీ చేస్తున్నారని ప్రధానంగా పుస్తకాల పేరుతో 10 నుండి 15వేల దాకా వసూలు చేస్తున్నారని, యూనిఫామ్ పేరుతో 10,000 దాకా వసూలు చేస్తున్నారని దాంతోపాటు లక్షలు పైగా ఫీజులు వసూలు చేస్తున్నారని దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారని వారు అన్నారు, ప్రధానంగా నారాయణ చైతన్య మాంటేశ్వరి భాష్యం శ్రీలక్ష్మి కేశవరెడ్డి తదితర పాఠశాలలు బహిరంగంగా పుస్తకాలు యూనిఫామ్ ల పేరుతో వసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు కుర్చీకే పరిమితమై వాళ్లతో కుమ్మకు అయ్యే విధంగా విద్యాశాఖ అధికారులు ఉన్నారని వారు అన్నారు, కాబట్టి మీరైనా జోక్యం చేసుకొని విద్యాశాఖ అధికారులను తనిఖీ చేసేలాగా ఆదేశాలు ఇచ్చి తక్షణమే లాంటి పాఠశాలల పైన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ అధ్యక్షుడు అమర్ ఉపాధ్యక్షుడు నరసింహ నాయకులు యోగి తదితరులు పాల్గొన్నారు.

## తూకాల్లో మోసాలు - - అడిగితే గొడవలు



నంద్యాల మా ప్రతినిధి జూలై 03 విభారె న్యూస్ :- నంద్యాల కూరగాయల మార్కెట్లో తూకాల్లో మోసాలతో విని యోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే కొంటే కొను లేదంటే లేదని సమాధానమిస్తున్నారు. మరికొందరు ఎదురుదాడికి దిగుతున్నారు. ఇంత జరుగుతున్నా ఎవరూ పట్టించు కోవడం లేదన్నారు. తూనికలు కొలతలు శాఖ అధికారు లకు విషయం తెలిసినా తనిఖీలు చేయడంలో మీనమేషాలు లెక్కేస్తున్నారు. ఎవరైనా వినియోగదారులు ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా వచ్చి పరిశీలించి. వెళ్లిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు కేజీల టమోటా తీసుకుని ఇంటికి వెళ్లాడు. ఆయన వ్యాపారి కావడంతో తన దగ్గర ఉన్న కాటాలో బరువు చూడగా 1700 గ్రాములు మాత్రమే ఉన్నాయి. దీంతో వాటిని తీసుకుని అమ్మిన మహిళా దగ్గర కు వెళ్లి అడగ్గా. ఏమో మాకేం తెలుసు. ఇంటికి వెళ్లి వచ్చి తూకం లో మోసం అంటే ఎలా? ఎదురు ప్రశ్నించింది దీంతో ఆయన చేసేదేంలేక వెను తిరిగాడు. కొందరు గట్టిగా అడిగితే కొంటే కొను లేకుంటే వెళ్లిపో అని ఎదురు దాడికి దిగుతున్నారు. కల్పన సెంటర్ నుంచి పప్పుల బట్టి బజారు వరకు రోడ్డుకు మద్యన చిరు వ్యాపారులు అమ్ముతున్నారు.. గాంధీ చౌక రోడ్డులో రాకపోకలు సాగించాలంటే. ట్రాఫిక్ రద్దీతో వాహనదా రులు హడలి పోతున్నారు.

## తగినంత సిబ్బంది లేక ఇబ్బందులు

### డాక్టర్ అంకిరెడ్డి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్

నంద్యాల మా ప్రతినిధి జూలై 03 విభారె న్యూస్ :- మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నాడు ఓ ప్రకటనలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ. నంద్యాల మున్సిపాలిటీ యందు పారిశుధ్య కార్మికులు తగినంత లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి అన్నారు. పర్మినెంటు కార్మికులు 113 మంది. టెంపరరీగా 321 మంది పారిశుధ్య కార్మికులు ప్రతి రోజూ పనిచేస్తున్నారని తెలిపారు. అలాగే డ్రైనేజీ యందు పూడిక పనుల కోసం స్పెషల్ గా 60 మంది కార్మికులను ఆరు నెలల పాటు పనిచేయుటకు తీసుకున్నట్లు తెలిపారు . చెత్త సేకరణ కోసం రెండు పెద్దవి రెండు చిన్న వి కంటైనర్లు. రెండు ఆల్విన్లు . ఎనిమిది టాక్టర్లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం 31 క్లాప్ ఆటోలను కేటాయించిన వారికి జీతాలు ఇవ్వనందుకు అవి మూలన పడ్డాయన్నారు . రెండు టాక్టర్లు పాత వి పనిచేయడం లేదన్నారు . నంద్యాల డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయి కావడంతో పట్టణంలో శివారు కాలనీలు దాదాపు 16 వెలిశాయని జనాభా కు తగిన విధంగా . పారిశుధ్య కార్మికులు. చెత్త సేకరణ వాహనాలు లేకపోవడంతో పారిశుధ్య పనుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ప్రభుత్వం సరిపడు పారిశుధ్య కార్మికులను చెత్త సేకరణ వాహనాలను కేటాయించిన యెడల పట్టణంలో పారిశుధ్యం పై ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్నారు. .



## కమ్యూనిటీ మొబైలిజేషన్ ఆఫీసర్, ఐఈడి కో ఆర్డినేటర్,గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ పోస్టులకు డిప్యుటేషన్ పద్ధతిన పనిచేయుటకు డిప్యుటేషన్ పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానం

### కె.వేణుగోపాల్,కర్నూలు సర్వశిక్ష అభియాన్ అదనపు సంచాలకులు



కర్నూలు, జులై 3విభారె న్యూస్ :ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష,కర్నూలు, జిల్లా కార్యాలయము నందు ఖాళీగా ఉన్న సెక్టోరల్ ఆఫీసర్ల పోస్టులు,కమ్యూనిటీ మొబైలిజషన్ ఆఫీసర్,ఐఈడి కో ఆర్డినేటర్,గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ పోస్టులకు డిప్యుటేషన్ పద్ధతిన పనిచేయుటకు ఆసక్తి గల హెడ్ మాస్టర్స్, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్,డిఐఈటి లెక్చరర్స్ నుండి ధరఖాస్తులను కోరుతున్నట్లు కర్నూలు సర్వ శిక్ష అభియాన్ అదనపు సంచాలకులు కె.వేణుగోపాల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే అసిస్టెంట్ సెక్టోరల్ ఆఫీసర్ల పోస్టులకు (అసిస్టెంట్.ప్రోగ్రామ్మింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్.స్టాటిస్టికల్ ఆఫీసర్స్, అసిస్టెంట్.అండ్ అసిస్టెంట్ ఎఎల్ఎస్ సిఒ)డిప్యుటేషన్ పద్ధతిన పనిచేయుటకు ఆసక్తి గల స్కూల్ అసిస్టెంట్స్ నుండి ధరకాఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థుల (పాఠశాల విద్యా శాఖలో పనిచేయువారు మాత్రమే)గత జూన్ నెల నాటికి 50సంవత్సరముల లోపల వయస్సు ఉన్న వారు,వారి ధరఖాస్తులను సంబంధిత అధికృత అధికారి వారి ద్వారా ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర శిక్ష, కర్నూలు, జిల్లా కార్యాలయము నందు ఈ నెల 7వ తేదీ,సాయంత్రం గం.5-00లోపు డిగ్రీ,పి.జి.ఇతర అన్నీ మార్కుల జాబితాలు అనుభవం.ఇతర విద్యార్హతల సర్టిఫికెట్లు,మార్కుల జాబితాలు సంబంధిత అధికారిచే అటెస్టెడ్ చేయించి, ధరఖాస్తునకు జతపరచి స్వయంగా కార్యాలయంలో అందజేయాలని ఆయన తెలిపారు.నోటిఫికేషన్ మరియు ధరఖాస్తు ఫారముల కొరకు,పై సెక్టోరల్ ఆఫీసర్లు మరియు అసిస్టెంట్ సెక్టోరల్ ఆఫీసర్లు పోస్టులకు అర్హత మరియు ఇతర వివరముల కొరకు ఈ క్రింద తెలియజేసిన వెబ్ సైట్ ద్వారా పొందగలరు.చివఎబతిబివ కేటాయించిన పోస్టులు1. కమ్యూనిటీ మొబైలిజేషన్ ఆఫీసర్, 01.2. గర్ల్స్ చైల్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్, 01.3. ఇంక్లూసీవ్ ఏడ్యూకేషన్ కో ఆర్డినేటర్,01.4. అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్, 01.5. అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్, 02.6. అసిస్టెంట్ ఆల్టర్ నేటివ్ స్కూలింగ్ కో ఆర్డినేటర్, 01.


## రోడ్డు నిర్మాణం చేసి ప్రజలను మురికి నీటి బారి నుండి నుండి కాపాడండి - సి. పి. యం



కర్నూలు, జులై 3విభారె న్యూస్ :కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 45వ వార్డు అశోక్ నగర్, శ్రీనగర్ కాలనీ, శ్రీకృష్ణ కాలనీ, భగత్ సింగ్ నగర్, మమతా నగర్, బాలాజీ నగర్ మీదుగా నేషనల్ హైవే వరకు ఉన్న 60 అడుగుల రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి. రాముడు డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ 45వ వార్డు కార్యదర్శి జె యం డి .ఉస్మాన్ భాష అధ్యక్షతన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం వార్డు పర్యటన చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి .రాముడు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 45వ వార్డులో ఉన్న 60 అడుగుల ముఖ్యమైన రోడ్డు 45, 39 ,40 వార్డులమీదుగా నేషనల్ హైవే వరకు ఉన్న ఈ రోడ్డు దాదాపు 20 కాలనీల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ రోడ్డు మీదుగా రోజు వేలాదిమంది ప్రజలు విద్యార్థులు కర్నూలు నగరానికి వచ్చినందుకు అనేక ఇబ్బందులు పడుతూ తిరుగుతున్నారని అన్నారు మున్సిపల్ అధికారులు రోడ్డు కన్నా డ్రైనేజీ కాలువ ఎత్తుగా నిర్మించడం వలన డ్రైనేజీ కాలువలు నిండి వర్షపు నీరు డ్రైనేజీ నీరు రోడ్డుపైనే కుంటలుగా ఏర్పడ్డాయని దాని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు చుట్టుపక్కల కాలనీ ప్రజలు దుర్వాసనతో దోమలతో అనారోగ్యాలకు గురి అవుతున్నారని అన్నారు ఇద్దరు ఎమ్మెల్యేల పరిధిలో ఉండే ఈ రోడ్డు నిర్లక్ష్యానికి గురవుతుందని కలెక్టర్ కమిషనర్ జోక్యం చేసుకొని వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి ప్రజలను ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు లేదంటే కాలనీలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, ఎం ,భాస్కర్, చిన్న భాష, అక్బర్ ,సలాం, మహమ్మద్, శాంతమ్మ ,సత్యమ్మ ,శంకరమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారుప్రచురణార్థం రోడ్డు నిర్మాణం చేసి ప్రజలను మురికి నీటి భారీ నుండి కాపాడండి - సి. పి. యం కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 45వ వార్డు అశోక్ నగర్, శ్రీనగర్ కాలనీ, శ్రీకృష్ణ కాలనీ, భగత్ సింగ్ నగర్, మమతా నగర్, బాలాజీ నగర్ మీదుగా నేషనల్ హైవే వరకు ఉన్న 60 అడుగుల రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి. రాముడు డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ 45వ వార్డు కార్యదర్శి జె యం డి .ఉస్మాన్ భాష అధ్యక్షతన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం వార్డు పర్యటన చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం పార్టీ నగర కార్యదర్శి టి .రాముడు మాట్లాడుతూ కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 45వ వార్డులో ఉన్న 60 అడుగుల ముఖ్యమైన రోడ్డు 45, 39 ,40 వార్డులమీదుగా నేషనల్ హైవే వరకు ఉన్న ఈ రోడ్డు దాదాపు 20 కాలనీల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు ఈ రోడ్డు మీదుగా రోజు వేలాదిమంది ప్రజలు విద్యార్థులు కర్నూలు నగరానికి వచ్చినందుకు అనేక ఇబ్బందులు పడుతూ తిరుగుతున్నారని అన్నారు మున్సిపల్ అధికారులు రోడ్డు కన్నా డ్రైనేజీ కాలువ ఎత్తుగా నిర్మించడం వలన డ్రైనేజీ కాలువలు నిండి వర్షపు నీరు డ్రైనేజీ నీరు రోడ్డుపైనే కుంటలుగా ఏర్పడ్డాయని దాని కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు చుట్టుపక్కల కాలనీ ప్రజలు దుర్వాసనతో దోమలతో అనారోగ్యాలకు గురి అవుతున్నారని అన్నారు ఇద్దరు ఎమ్మెల్యేల పరిధిలో ఉండే ఈ రోడ్డు నిర్లక్ష్యానికి గురవుతుందని కలెక్టర్ కమిషనర్ జోక్యం చేసుకొని వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి ప్రజలను ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు లేదంటే కాలనీలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, ఎం ,భాస్కర్, చిన్న భాష, అక్బర్ ,సలాం, మహమ్మద్, శాంతమ్మ ,సత్యమ్మ ,శంకరమ్మ, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు

## సచివాలయ సిబ్బందిని చిన్న చూపు చూడద్దు.



నంద్యాల మా ప్రతినిధి జూలై 03 విభారె న్యూస్ :- రుద్రవరం మండలం కోటకొండ గ్రామ సచివాలయ పరిధి లో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం నందు ప్రజలు కార్యక్రమానికి హాజరు కాలేదని, తహశీల్దార్ శ్రీ రవీంద్ర ప్రసాద్ , ఆ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీ పార్థసారథి రెడ్డి పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెల్ఫేర్ అసిస్టెంట్ ని అవమనపరస్తు ఉద్యోగి ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీయడం జరిగిందని . ఈ సంఘటనను ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ నంద్యాల జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని కమిటీ సభ్యులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు . ప్రభుత్వం అందించేటువంటి ప్రతి సంక్షేమ ఫలాన్ని ప్రజలకు చేరవేయడం కోసం సచివాలయ వ్యవస్థ మరియు వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేయడమైనదని . సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటరీలు ప్రతి పథకాన్ని ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్తున్నారని అన్నారు . జగనన్న సురక్ష కార్యక్రమము సచివాలయ వాలంటీర్స్, ఉద్యోగస్తులు, గృహ సారథులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు సమిష్టిగా జరపవలసిన కార్యక్రమం. అయినను కేవలం సచివాలయ ఉద్యోగిని మాత్రమే బాధ్యుడిని చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

### ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్

కొందరుఅధికారులు అత్యుత్సాహంతో మరియు తమ అధికార దర్పాన్ని ప్రదర్శిస్తూ వాలంటరీలను మరియు సచివాలయ ఉద్యోగులను చిన్న చూపు చూస్తూ వారిని వ్యవస్థలో చాలా చిన్నస్థాయి, క్రింది స్థాయి ఉద్యోగులు అని, వారిని కించపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ సచివాలయ వ్యవస్థ అందరి మన్ననలుపొందిన విషయం విదితమే.., వివిద రాష్ట్రలు ఈ వ్యవస్థ వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు . కావున జరిగిన సంఘటనలన్నింటినీ రాష్ట్రస్థాయిలో జరిగే అసోసియేషన్ సభలో లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు .

## శాకంబరీ అలంకరణ లో అమ్మవారు



నంద్యాల మా ప్రతినిధి జూలై 03 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లా మహనందిలో సోమ వారం ఆషాడ మాసం గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ మహా నందిశ్వర క్షేత్రంలో శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన కామేశ్వరి అమ్మవారు. శాకంబరీ అలంకరణకు కావాల్సిన రెండు టన్నుల కూరగాయలను లక్క బోయిన ప్రసాద్ అదిలక్ష్మమ్మ దంపతులు వితరణ చేశారు. అలాగే మహనంది దేవస్థానం అన్నదాన కార్యక్రమానికి నరివడు కూరగాయలు ప్రతి రోజూ ఈ దంపతులు వితరణ గా పంపిస్తుంటారు. ఈ కార్యక్రమం అనంతరం కార్యనిర్వానాధికారి, వేద పండితులు దాత అయిన మార్కెట్ ప్రసాద్ దంపతులను . ఘనంగా సత్కరించారు.

## ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు తక్షణమే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలి-డివైఎఫ్ఐ



కర్నూలు, జులై 3విభారె న్యూస్ : డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులకు తక్షణమే ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ ప్రిలిమ్స్ పరీక్షలు జనవరి చివరిలో నిర్వహించి ఎమ్మెల్సీ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం హడావిడి చేసింది ఎన్నికల ముగియగానే నిరుద్యోగులను ముఖ్యంగా ఎస్సై కానిస్టేబుల్ ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని తెలిపారు. దీని ఫలితంగా ముందే నిరుద్యోగంతో బాధపడుతున్న లక్షలాదిమంది ప్రతి నెల 8 నుండి 10 వేలా రూపాయలు రూమ్ బాడిగలు హాస్టల్ మేస్ స్టడీ హాల్స్ కి ఖర్చు పెట్టుకోవాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడింది. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సై కానిస్టేబుల్ ప్రిలిమ్స్ లో పాస్ అయిన వారిని కలుపుకొని అన్ని విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎక్కడికక్కడే మంత్రులను ముఖ్యమంత్రిలను తిరగనీయకుండా అడ్డుకోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శిరీష, శంకర్ రంగప్ప న్యూ సిటీ కార్యదర్శి హుస్సేన్ భాష మండల కార్యదర్శి ప్రకాష్ నాయకులు విక్రమ్ హరికిషన్ అమర్ అంజి రఘు శివ బాబి శ్రీను సాయి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బజారులో స్టాంపులు...యథేచ్ఛగా విక్రయాలు




నంద్యాల మా ప్రతినిధి జూలై 03 విభారె న్యూస్ :-నంద్యాల జిల్లా కేంద్రంలో నాన్ జ్యూడీషియల్ స్టాంపులు బ్లాక్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో పెద్ద సంఖ్యలో వీటి విక్రయ దారులు అన్నింటినీ రెట్టింపు ధరలకు విక్రయిస్తూ ప్రజలను నిలువునా దోచుకుంటున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి . ఆస్తుల క్రయ విక్రయాలు బ్యాంకులకు మార్టిగేజ్. దుకాణాల ఒప్పందాలకు ఇతర ముఖ్య లావాదేవీలకు నాన్ జుడీషియల్ స్టాంపులు తప్పనిసరిగా వాడాల్సి ఉంటుందని . ప్రతి రోజూ వందల సంఖ్యలో ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం వాటిని కొనుగోలు చేస్తుంటారు. వాటిని విక్రయించే లైసెన్సు స్టాంపు వెండర్లు 100 రూ. స్టాంపును రూ.150కి. 10. రూ 30.కి. 20 స్టాంపు రూ 40.కి విక్రయిస్తున్నారు. అదేమని ప్రశ్నిస్తే నీ ఇష్టం కొంటే కొను లేకుంటే వెళ్లిపో అంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు అన్ని చోట్ల రెట్టింపు ధరలకు అమ్ముతున్నారని ప్రజల వాదనలు. అలాగే గడువు తీరిన పాత నాన్ జ్యూడిషియల్ స్టాంపులను కూడా అవసరాన్ని బట్టి వేళల్లో విక్రయాలు జరుగుతున్నాయని పలువురు అంటున్నారు . స్టాంపులు స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటున్న సకాలంలో దొరక్క పోవడంతో ప్రజలు ఎక్కువ ధరలకు బయట కొనుగోలు చేయాల్సి వస్తోందని ప్రజలు వాదనలు .

## శ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు ,



నంద్యాల మా ప్రతినిధి జూలై 03 విభారె న్యూస్ :- క్రాంతి నగరంలో శ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన ఆశ్రమం యందు సోమవారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు శ్రీ కాశి రెడ్డి నాయన గారికి అభిషేకం కార్యక్రమం నిర్వహించి తదుపరి స్వామి వారి ని వస్త్రాలు, పూలమాలలు తో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు . ఆశ్రమం కమిటీ సభ్యులు దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించారు. భక్తులు శ్రీ సద్గురు కాశి రెడ్డి నాయన గారిని దర్శనం కోసం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు . భక్తులకు కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు .

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**